TIMES OF VARTHA (20-04-24)f_times of varha main (13-2).qxd 4/20/2024 6:40 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | శనివారం, 20 - ఏప్రిల్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 282 | పేజీలు 08 | వెల : 6/-


# ఎమ్మెల్యేలను టచ్ చేసి చూడు

## టచ్ చేస్తే మసే! : సీఎం రేవంత్



- నేను హైటెన్షన్ వైర్ లాంటోడిని.. ముట్టుకుంటే షాక్
- మహబూబ్‌నగర్ కార్నర్ మీటింగ్, మహబూబాబాద్ సభల్లో సీఎం రేవంత్
- మోదీ, కేసీఆర్ ఇద్దరూ తోడుదొంగలు
- ఏ ముఖంతో బీజేపీ ఓట్లడుగుతుంది? గత పదేళ్లుగా తెలంగాణకు నిధులివ్వకుండా అన్యాయం చేశారు
- లెఫ్ట్, టీజేఎస్ మద్దతు తీసుకుంటాం
- 14 ఎంపీ సీట్లు గెలిచిఢిల్లీకి బహుమతి ఇస్తాం

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

"20 మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని, చిటికేస్తే వస్తారని కేసీఆర్ చెప్తున్నారు. చిటికె కాదు.. మిద్దెక్కి డప్పు కొట్టు .. నీ దగ్గర ఉన్నోళ్లు కూడా ఎవరైనా ఉంటారేమో చూద్దాం. గతంలోలాగా తోడేళ్లలా వచ్చి కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఎత్తుకుపోదామని అనుకుంటున్నావేమో. ఇక్కడ కాపలా ఉన్నది రేవంత్‌రెడ్డి. కంచె వేసి కాపాడుకునే పవర్‌ఫుల్ హైటెన్షన్ వైర్ లాంటివాడు. కరెంటు తీగ మీద కాకి వాలితే ఎట్లా అయితదో.. కాంగ్రెస్ వైపు చూస్తే అట్లానే షాక్ కొట్టి మాడిమసై పోతారు. ప్రయత్నం చేసి చూడు" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఆయన శుక్రవారం మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా చల్లా వంశీచంద్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో, పట్టణంలో నిర్వహించిన భారీ ర్యాలీ, కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. సాయంత్రం మహబూబాబాద్‌లో కాంగ్రెస్ తెలంగాణ జన జాతర బహిరంగ సభలో పాల్గొన్నారు. "మా కారు కొంచెం పాడైంది. గ్యారేజీకి పోయిందని నిన్న, మొన్న కేటీఆర్ అంటున్నారు. కారు రిపేరవడం కాదు.. ఇంజిన్ సహా మొత్తం పాడైపోయింది. ఇనుప సమాన్ల కింద తూకానికి అమ్ముడే. నీ కారే కాదు.. తండ్రి కేసీఆర్ ఆరోగ్యం కూడా దెబ్బతిన్నది.. ఇంకా నడవలేకపోతున్నరు. మొన్నటి ఎన్నికల్లో ఓటర్లు బీఆర్ఎస్‌ను పాతేసినా.. ఇంకా పొంకనాలు కొడుతున్నరు. మీ ఎమ్మెల్యేలే నీవెంబడి ఉంటలేరు. అలాంటిది ఎదుటి పార్టీల 20 మంది ఎమ్మెల్యేలున్నారని చెబుతావా? ఇంకెన్ని రోజులు ఇలా కథలు చెప్పి బతుకుతరు?

### మోదీ, కేసీఆర్ ఒక్కటే..

కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో కేసీఆర్ ఇద్దరూ తోడు దొంగలు. వారిలో ఎవరికి ఓటేసినా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసినట్లే. తెలంగాణకు ద్రోహం చేసినట్లే.. పదేళ్లు పాలించిన ఇద్దరు రాష్ట్రానికి చేసింది శూన్యం. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిని బయట పెట్టకుండా కేసీఆర్ ఇచ్చే కమీషన్లకు కక్కుర్తి పడింది ప్రధాని కాదా? పదేళ్లలో పార్లమెంట్‌లో బీజేపీ ప్రవేశపెట్టిన ప్రతి బిల్లును సమర్థించినది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా?

### ఏ ముఖంతో బీజేపీ ఓట్లు అడుగుతుంది?

పదేళ్లు తెలంగాణకు నిధులు ఇవ్వకుండా అన్యాయం చేసిన బీజేపీ ఇప్పుడు ఓట్లు వేయాలంటూ ప్రజల ముందుకు రావడం సిగ్గుచేటు. బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయకుండా పక్కన పెట్టింది బీజేపీ కాదా? వరంగల్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఎటుపోయింది? తల్లిని చంపి బిడ్డను బతికించారంటూ తెలంగాణ ఏర్పాటుపై వ్యాఖ్యలు చేసిన ప్రధాని మోదీ తెలంగాణ ప్రజల ఓట్లు ఎలా అడుగుతారు? ఉత్తర భారత దేశంలో కుంభమేళా, గంగానది పరిరక్షణ కోసం వేల కోట్లు కేటాయించిన బీజేపీ ప్రభుత్వం.. మన మేడారం జాతరకు ముష్టి రూ.3 కోట్లు కేటాయించి అవమానించింది. 42 మంది తెలుగు మాట్లాడే ఎంపీలుంటే ఒక్క మంత్రి పదవి ఇచ్చారు. అదే యూపీలోని 60 మంది ఎంపీలకు 12 మంత్రి పదవులు, 26 మంది ఎంపీలు ఉన్న గుజరాత్‌కు ఏడు మంత్రి పదవులు ఇచ్చి వివక్ష చూపారు.

### బీఆర్ఎస్, బీజేపీ చీకటి ఒప్పందం

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సొంతంగా ఒక్క సీటు కూడా గెలవదని గ్రహించే బీజేపీతో చీకటి ఒప్పందం కుదుర్చుకుంది. కేసీఆర్ తన బిడ్డ కవితకు బెయిల్ మంజూరు చేయించుకునేందుకు.. రాష్ట్రంలోని మహబూబ్‌నగర్, చేవెళ్ల,

మిగతా 8లో..

## ప్రచారమా..? దూషణల పర్వమా..?



- భానుడి భగభగ.... నిప్పుల కొలిమిగా మారుతున్న అభ్యర్థుల ప్రచారం
- 21న కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్.. పాల్గొనున్న సీఎం రేవంత్
- భువనగిరిలో సీఎం రేవంత్ రెడ్డి రోడ్ షో..
- ప్లాట్ ఆక్రమించాడని భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిపై కంచర్ల రాధిక అనే మహిళ ఫిర్యాదు
- చామల కిరణ్ కుమార్ రెడ్డిపై ఆదిభట్ల పోలీస్ స్టేషన్‌లో భూకబ్జా కేసు నమోదు
- గతంలో రాహుల్ గాంధీ సంతకాన్ని ఫోర్జరీ చేశాడని భువనగిరి టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ ఆరోపణ

8లో..

# కరువు సృష్టి కర్త కేసీఆరే



- బీఆర్ఎస్ సర్కారు 'మైనస్ బడ్జెట్'ను అప్పగించింది
- ప్రాజెక్టుల నుంచి నీళ్లొదిలి కరువు సృష్టించింది
- మంచి నీటి కొరతను నివారిస్తాం.. నిధులిస్తాం
- రైతుల ఆత్మహత్యలపై బీఆర్ఎస్ రాజకీయం
- విద్యా హక్కు చట్టాన్ని సంపూర్ణంగా అమలు చేస్తాం
- జోడెద్దుల్లా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు
- కరెంట్ కోతల్లేవ్ నాణ్యమైన కరెంటు అందిస్తున్నాం
- ఎవరైనా, ఎక్కడికైనా చర్చకు రండి.. మాట్లాడుదాం
- మీడియాతో ముఖాముఖి కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

ఎవరెన్ని కుట్రలు చేసినా ఐదేండ్లపాటు తమ ప్రభుత్వానికి ఢోకా లేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. నాటి బీఆర్ఎస్ విధ్వంసకర పాలనను గాడిన పెట్టి, నేడు ప్రజాపాలనను అందిస్తున్నట్టు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ధనిక రాష్ట్రమంటూనే తమకు 'మైనస్ బడ్జెట్'ను అప్పగించిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు ఈ నాలుగు నెలల్లో అసలు, వడ్డీ కలిపి రూ. 26,374 కోట్లు చెల్లించామన్నారు. కేసీఆర్ సర్కారు ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేయగా రూపాయి, రూపాయి పోగేసి గాడిలో పెట్టి ఒకటో తారీఖున ఉద్యోగులకు, పెన్షన్‌దారులకు వేతనాలు చెల్లించే స్థితికి రాష్ట్రాన్ని తీసుకొచ్చామని గుర్తు చేశారు. దీనిపై ఎవరైనా, ఎక్కడికైనా చర్చకు రావొచ్చని సవాల్ విసిరారు. శుక్రవారం హైదరాబాద్, బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో టీయూడబ్ల్యూజే, ఐజేయూ సంయుక్తంగా నిర్వహించిన 'మీడియాతో ముఖాముఖి' కార్యక్రమంలో భట్టి విక్రమార్క మాట్లాడారు. సీనియర్ జర్నలిస్టు దిలీప్‌రెడ్డి సమన్వయకర్తగా వ్యవహరించారు. మీడియా అకాడమీ చైర్మెన్ కె శ్రీనివాసరెడ్డి, యూనియన్ అధ్యక్షులు విరాహత్ అలీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ గత ప్రభుత్వం తమకు రూ.3690 కోట్ల లోటు బడ్జెట్‌తో రాష్ట్రాన్ని అప్పజెప్పిందని విమర్శించారు. కానీ ఎన్నికలకు ముందు ప్రభుత్వం రైతు బంధుకు రూ.7వేల కోట్లు కేటాయించిందనీ,

మిగతా 8లో..

# 22 నుంచి కెసిఆర్ బస్సు యాత్ర



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఈనెల 22 నుంచి మే 10 వరకు రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర నిర్వహించనున్నారు. కెసిఆర్ బస్సు యాత్రకు అనుమతి కోసం బిఆర్ఎస్ అధికార ప్రతినిధి కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి శుక్రవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్‌ను కలిశారు. ఈ మేరకు బస్సు యాత్ర వివరాలను వికాస్ రాజ్‌కు వాసుదేవా రెడ్డి అందజేశారు. కెసిఆర్ యాత్రకు తగిన భద్రత కల్పించాలని సిఇఒను కోరారు. యాత్రకు పోలీసుల సహకారం అందించేలా చూడాలని కోరారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అవసరమైతే కేంద్ర బలగాలను మోహరించి ఎన్నికలు పారదర్శకంగా ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని వికాస్ రాజ్‌ను కోరినట్లు వాసుదేవరెడ్డి తెలిపారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా చూడాలని వాసుదేవా రెడ్డి సిఇఒను కోరారు. బస్సు యాత్ర ద్వారా ప్రజలకు కెసిఆర్ భరోసా కల్పిస్తారన్నారు. పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేక పోయిందని వాసుదేవరెడ్డి ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యాలే ప్రధాన అస్త్రాలుగా బిఆర్ఎస్ లోక్‌సభ ఎన్నికల ప్రచారం చేపట్టనుంది. ఇదే సమయంలో పదేళ్ల బిఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల లబ్ధిని వివరించేందుకు సిద్ధమైంది. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని పదేళ్ల తమ పాలనలో తీసుకున్న చర్యలను వివరిస్తూ, ప్రజల్లోకి వెళ్లేలా ప్రచార కార్యక్రమాలను బిఆర్ఎస్ సిద్ధం చేస్తోంది.

## పార్లమెంటు నడిస్తే ఢిల్లీలో.. బందు ఉంటే గల్లీలో ఉంటా



- నిజామాబాద్ సెగ్మెంట్‌తో సహా 10సీట్లు గెలుస్తున్నాం
- కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అబద్ధపు మాటలు చెప్పి ఓట్ల దండుకునేలా చూస్తున్నారు
- ప్రజలే వీరికి తగిన బుద్ధి చెబుతారు
- ఎంపి ఎలక్షన్‌లో గెలిస్తేనే కేసిఆర్‌కు బలం
- కేంద్రంలో కాంగ్రెస్ బలహీనంగా ఉంది
- బిజెపిని కొట్టేది బిఆర్ఎస్ ఒక్కటే
- రాముని పేరు చెప్పుకొని ఓట్లు ఆడుకుంటున్న బిజెపి మేము కూడా రామ భక్తులమే..
- ఇక్కడున్న వారంతా రాముని భక్తులే
- మన బ్రతుకులు మారాలంటే బిఆర్ఎస్ రావాలి
- నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ పార్టీ సమావేశంలో ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

4లో..

## రెండవ రోజు 7 నామినేషన్లు



### బిజెపి అభ్యర్థిగా అరవింద్ ధర్మపురి, బీఆర్ఎస్ అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్ధన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గానికి సంబంధించి రెండవ రోజైన శుక్రవారం ఆరుగురు అభ్యర్థులు మొత్తం ఏడు నామినేషన్లు దాఖలు చేశారని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. భారతీయ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్ధన్ రెండు సెట్ల నామినేషన్లు వేశారని అన్నారు. అదేవిధంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అభ్యర్థిగా అరవింద్ ధర్మపురి నామినేషన్ దాఖలు చేశారని తెలిపారు. వీరితో పాటు బహుజన్ ముక్తి పార్టీ అభ్యర్థిగా దేవతి శ్రీనివాస్, స్వతంత్ర అభ్యర్థిగా రాపెల్లి శ్రీనివాస్, ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా కండెల సుమన్, స్వతంత్ర అభ్యర్థిగా రాగి అనిల్ నామినేషన్ పత్రాలు సమర్పించారని రిటర్నింగ్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు వివరించారు. కాగా, మొదటి, రెండవ రోజున కలుపుకుని ఇప్పటివరకు మొత్తం ఎనిమిది మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని తెలిపారు.

# ప్రజా వ్యతిరేక, ఫాసిస్టు బిజేపి, ఆరెస్సెస్, ఎన్డీఏలను ఓడించండి

### దేశాన్ని దోచుకున్న మోడీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదు

### 27న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి

### విలేకరుల సమావేశంలో టీ.డీ.ఎస్.ఎఫ్ పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ సోషల్ డెమోక్రటిక్ పురం (టిడిఎస్ఎఫ్) జిల్లా సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఎన్. ఆర్ భవన్, కోటగల్లిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీ.డీ. ఎస్.ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ వినాయక్ రెడ్డి మాట్లాడుతూ.. పదేళ్లు ప్రజలను, దేశాన్ని దోచుకున్న మోడీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదన్నారు. విదేశాల్లో ఉన్న అవినీతి, నల్లధనాన్ని వెనక్కి తెస్తానని చెప్పి అవినీతిపరులను పార్టీలో చేర్చుకుంటుందని ఎద్దేవా చేశారు. మోడీ ప్రభుత్వం కార్పొరేటు అనుకూల విధానాలు పాటిస్తూ, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందన్నారు. విద్యా, వైద్య రంగాలను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే ప్రయత్నాలు చేస్తుందన్నారు. గత పదేళ్లుగా దేశ సంపదను, ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేసిందన్నారు. నిరుద్యోగిత రేటు విపరీతంగా పెరిగిందన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ హామీగానే మిగిలిపోయిందన్నారు. మోడీ ప్రభుత్వ విధానాల వల్ల కార్పొరేట్ సంస్థల లాభాలు గరిష్ట స్థాయికి చేరాయన్నారు. తద్వారా కార్పొరేట్ల ఆదాయం 30% వృద్ధి చెందగా, పేద మధ్యతరగతి ప్రజల ఆదాయం 11% పడిపోయిందన్నారు. బిజెపి ప్రభుత్వ హయాంలోనే ధరలు 30% నుంచి 56% శాతం వరకు పెరిగాయన్నారు. పెట్రోలు ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం పన్నుల వాటాను 243 శాతానికి పెంచిందన్నారు. 2023లో కార్పొరేట్లకు 2.14 లక్షల కోట్లు బ్యాంకు రుణాలను మాఫీ చేశారని ఆరోపించారు. మోడీ విధానాల వల్ల మధ్యతరగతి ప్రజల జీవితాలు అతుకుల బతుకులుగా మారాయన్నారు. ప్రస్తుతం దేశం మతతత్వ విద్వేష రాజకీయాలతో అట్టుడుకుతుందన్నారు. దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత విద్యార్థులు, యువత, కార్మికులు, రైతులపైనే ఉందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని, బీజేపీ పార్టీని పార్లమెంటు ఎన్నికల్లో ఓడించాలన్నారు. అందుకోసం ప్రజలను విద్యార్థులను యువతను కార్మికులను రైతాంగాన్ని చైతన్యం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అందులో భాగంగానే ఈనెల 27వ తేదీన జిల్లా కేంద్రంలోని ప్రగతినగర్ మున్నూరు కాపు సంఘం భవనంలో సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, విద్యార్థులు, యువత, కార్మిక, కర్షకులు ఈ సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఇనాం (ఐ.ఎన్.ఎం) రాష్ట్ర బాధ్యుడు కృష్ణ ప్రసాద్, టీడీఎస్ఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్ జేవీ చలపతి రావు, సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ, సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఏ. పాపయ్య, సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంథా నగర కార్యదర్శి ఎం. సుధాకర్, జిల్లా నాయకులు డి. రాజేశ్వర్, ప్రజాసంఘాల నాయకులు శివకుమార్, సూర్య శివాజీ, సాయరెడ్డి, గంగాధర్, జే. రాజేశ్వర్, భారతి, ప్రిన్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల పనితీరును పరిశీలించిన అబ్జర్వర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకుని జిల్లాలోని ఆయా ప్రాంతాలలో విధులు నిర్వర్తిస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల పనితీరును వ్యయ పరిశీలకులు డీ.ఎం.నిమేజీ శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మాధవనగర్, ఇందల్వాయి తదితర ప్రాంతాల్లో ఎస్.ఎస్.టి, ఎఫ్.ఎస్.టి బృందాలు నిర్వహిస్తున్న తనిఖీలు, ఇతర కార్యకలాపాలను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలయ్యేలా నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తూ, గట్టి నిఘా కొనసాగించాలని ఈ సందర్భంగా అబ్జర్వర్ సూచించారు. ఆయన వెంట జిల్లా ఎన్నికల వ్యయ కమిటీ నోడల్ అధికారి పాపయ్య తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ బిజెపి, బీఆర్ఎస్‌లు ఒక తానుముక్కలే

### బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



భారత రాజ్యాంగం కల్పించిన సామాజిక భద్రత, సంక్షేమం, రిజర్వేషన్లను, విద్యా, వైద్యం, ఉపాధి కల్పన తదితర మౌలిక సదుపాయాలను అమలు చేయడంలో వైఫల్యం చెందాయని దండి వెంకట్ ఆరోపించారు. బహుజన లెఫ్ట్ పార్టీ నిజామాబాద్ అర్బన్ కమిటీ సమావేశం అర్బన్ కమిటి అధ్యక్షుడు ఎం. అజయ్ అధ్యక్షతన సంజీవయ్య కాలనిలో గల గౌడ్ సంఘంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బహుజన లెఫ్ట్ పార్టీ - బిఎల్పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ మాట్లాడుతూ... మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి బీఆర్ఎస్ పార్టీలు మద్యం, డబ్బులు పెంచకుండా ఓట్లు అడిగే దుమ్ములేదని విమర్శించారు. ప్రజల ఆర్థిక బలహీనతలను ఆసరాగా చేసుకొని ఎన్నికల్లో మద్యం, డబ్బులు పంచి భారత రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ ఓటు హక్కును కాలరాస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బహుజన వామపక్ష పార్టీలకు ఓటు వేసి బలపర్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత, జిల్లా అధ్యక్షురాలు గీతాంజలి ప్రధాన కార్యదర్శి దండు జ్యోతి, పార్టీ నగర నాయకులు టి. రాజు, అక్బర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అగ్నిమాపక వారోత్సవాల అవగాహన కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా నిజామాబాద్ అగ్నిమాపక శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీఎఫ్ఓ జి. మురళి మనోహర్ రెడ్డి నేతృత్వంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి. నరసింగ్ రావు బృందం ఈ అవగాహన కార్యక్రమాలు ప్రదర్శించారు. ఇందులో భాగంగా తరచు సంభవించే వివిధ అగ్ని ప్రమాదాలలో చిక్కుకుపోయిన వారిని రక్షించే విధానాలకు సంబంధించిన అంశాలపై ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. పై అంతస్తులో అగ్ని ప్రమాదంలో చిక్కుకున్న వారిని రక్షించాల్సిన పద్ధతులను సిబ్బంది ద్వారా చేసి చూపించారు. అదే తీరును అక్కడ ఉన్న సెక్యూరిటీ సిబ్బంది ఇతర సిబ్బంది ద్వారా చేయించారు. అంతేకాకుండా నివాస గృహాల్లో గ్యాస్ సిలిండర్ నుంచి వెలువడే అగ్నిని ఆర్పే పద్ధతులపై ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్ మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అంశాలపై అగ్నిమాపక శాఖ సిబ్బంది తెలియని విషయాలను తెలియజేయడం ఎంతో ప్రయోజనకరం అన్నారు. ఈ పద్ధతులను స్వయంగా చేయడంతోపాటు ప్రమాదాల నుంచి ప్రాణాలను రక్షించే పద్ధతిలో నేర్పించిన అగ్నిమాపక సిబ్బందిని అభినందిస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నర్సింగరావు మాట్లాడుతూ అనుకోకుండా సంభవించే ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అయితే అగ్ని ప్రమాదం సంభవించిన సందర్భాలలో దాని నివారించే అంశాలను క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు, వైద్య సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్‌కు ముందు ఇష్ట దైవం వద్ద పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ అభ్యర్థి గోవర్ధన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా పార్లమెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్న సందర్భంగా భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ తన నివాసంలో ఇష్ట దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి పాదాల చెంత నామినేషన్ పత్రాలను ఉంచి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తన నివాసం నుంచి బయలుదేరి మార్గమధ్యంలో మహాలక్ష్మి నగర్ బ్యాంకు కాలనీ శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దగ్గర నామినేషన్ పత్రాలను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సభాపతి కే. ఆర్. సురేష్ రెడ్డి, మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా, కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఎంపీపీ బుద్దె సావిత్రి రాజేశ్వర్

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి గెలుపు కొరకు కృషి చేస్తామని బోధన్ ఎంపీపీ బుద్దె సావిత్రి రాజేశ్వర్ పేర్కొన్నారు. బోధన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం బిఆర్ఎస్ పార్టీని వీడి హస్తం గూటికి చేరారు. బోధన్ ఎంపీపీ దంపతులు బుద్దె సావిత్రి రాజేశ్వర్, భవాని పేట్ మాజీ సర్పంచ్ కృష్ణ ప్రసాద్, సీనియర్ నాయకులు గంగాధర్ గౌడ్ లు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి రైతుల సంక్షేమం కోరి నిజాం చక్కర కర్మాగార పునఃరుద్ధరణకై కృషి చేస్తున్నందుకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, డీసీసీ డెలిగేట్ గంగాశంకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వర్ రావు, సొసైటీ చైర్మన్ మందర్న రవి, తదితరులు ఉన్నారు.

## మే 1న సెలవు దినంగా అమలు చేయాలి

### ఐఎఫ్టియు ఆధ్వర్యంలో కార్మిక శాఖ అధికారికి వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



కార్మిక దినోత్సవంగా జరుపుకునే మే నెల 1వ తేదీన సెలవుదినంగా ప్రకటించాలని ఐఎఫ్టియు నగర కమిటీ ఆధ్వర్యంలో కార్మిక శాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం మే డే ఒకటో తేదీన జరుపుకుంటున్న కార్మికులు రోజురోజుకు కార్మికులకు సెలవు దినాలు ప్రభావం చూపడమే కాకుండా పరోక్షంగా కుటుంబాలకు దూరం అవుతున్న పరిస్థితులు ఎదుర్కొంటున్నారన్నారు. వీటి అన్నిటికీ గత ప్రభుత్వాల విధానాలు కారణం అని, ఇప్పటికైనా కార్మికుల కోసం ఏర్పడ్డ కార్మిక శాఖ కనీసం మేడే కార్మికుల దినోత్సవం రోజు అయినా సెలవు దినాన్ని అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు నగర కార్యదర్శి ఎం. శివకుమార్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మురళి, ఐఎఫ్టియు నగర నాయకులు మోహన్, శంకర్, రాజు, మల్లేష్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహావీర్ జన్మ కళ్యాణ్

### జైన్ సమాజ్, ఆగం మహిళా మండల్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మహావీర్ జన్మ కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా నిజామాబాద్ జైన్ సమాజ్, ఆగం నిజామాబాద్ మహిళా మండల్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమా రాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక శుభ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల కోసం సమయాన్ని ఖర్చులు వెచ్చించి సేవలు అందించడం అభినందనీయం అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు. ప్రత్యేకంగా మహిళలు సమాజసేవలో ఈ విధంగా ముందుకు రావడం అభినందనీయమన్నారు. అనంతరం నిర్వాహకులు దర్శన్ జైన్ మాట్లాడుతూ భగవాన్ మహావీర్ సిద్ధాంతాలు అహింస, సేవ అనే అంశాలపై సమాజానికి అవగాహన కల్పిస్తూ వారిని చైతన్య పరిచే విధంగా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రాసిక్ కోచాట్ జైన్, డాక్టర్ పారస్ జైన్, జయష్, రాజేష్, జై పటేల్, నరేష్ జైన్, రవి జైన్, ముఖేష్ జైన్, పారస్, ప్రకాష్ పటేల్, ప్రకాష్ లాడ్, ఆగం మహిళా మండల్ సభ్యులు నిత్య, జయమాల జైన్ తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (20-04-24)f_times of varha main (13-2).qxd 4/20/2024 6:40 AM Page 3



# రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడంలో అందరూ భాగస్వాములు కావాలి

**ఇండియా కూటమి ప్రభుత్వ ఏర్పాటులో నిజామాబాద్ కీలక పాత్ర పోషించాలి**

**జీవన్ రెడ్డి బీ భారీ మెజారిటీతో గెలిపించాలి**

**బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డీ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



భారత ప్రధానిగా అధినాయకుడు రాహుల్ గాంధీని నిలబెట్టే విధంగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని మాజీ మంత్రి, బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. బోధన్ లో నియోజక వర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్య కర్తల సమావేశం బోధన్ పట్టణం లోని రవి గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ నియోజక వర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్య కర్తల సమావేశానికి నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎం పీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు జీవన్ రెడ్డినీ శాలువాలతో సన్మానించి, పుష్ప గుచ్చాలు అందజేసి, ఘనంగా స్వాగతం పలికారు. జీవన్ రెడ్డి వెంట నిలిచి, నిజామాబాద్ ఎంపీగా గేలిపించు కుంటామని నినదించారు. ఈ సందర్భంగా బోధన్ ఎమ్మెల్యే పీ. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం చేయాలని, జీవన్ రెడ్డి నీ అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన నిజాం షుగర్ చక్కర కర్మాగారం పునః ప్రారంభించాలని మొదటి నుంచి జీవన్ రెడ్డీ రైతుల పక్షాన పోరాటం చేస్తున్నారని అన్నారు. బోధన్ నియోజక వర్గంలో అత్యధిక మెజారిటీ తీసుకు వచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దేశ ఐక్యత కోసం రాహుల్ గాంధీ 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశారని గుర్తు చేశారు. అన్నివర్గాల ప్రజలకు ఉపాధి హామీ పథకంతో ఉపాధి కల్పించిన సందర్భాన్ని గుర్తు చేశారు. ఓటుతో బీజేపీకి బుద్ధి చెప్పాలనీ, నిరుపేదల పక్షాన నిలిచి కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి గెలిపించాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించే బాధ్యత తీసుకుంటామని భరోసా నిచ్చారు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా చేయడంలో ప్రతి ఒక్కరూ భాగ స్వాములు కావాలని అన్నారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారంటీ లు అమలు చేస్తాం అని ఆయన హామీ ఇచ్చారు. రైతు బంధు ఇప్పటి వరకు 92 శాతం రైతులకు అందజేశమని అన్నారు. ప్రతి గ్రామంలో కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేసి కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయాలని కోరారు.

**రెండుసార్లు అధికారం ఇచ్చినప్పటికీ కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారు : ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి**

నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి మాట్లాడుతూ... ఉద్యమకారుడిగా కెసిఆర్ కు రెండుసార్లు అధికారం అప్పగిస్తే అకాంక్షలు నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆరోపించారు. యువతకు ఉపాధి కల్పించేందుకు ఐటీఐఆర్‌ను కాంగ్రెస్ ప్రారంభిస్తే కెసిఆర్ నిర్లక్ష్యంతో, తెలంగాణ పై బీజేపీ వివక్షతో ఐటీఐఆర్‌ను మూసి వేశారని విమర్శించారు. దశాబ్ద కాలం వివక్షకు గురి అయిన తెలంగాణ అభివృద్ధి చెందాలంటే ఇండియా కూటమి అధికారంలోకి రావల్సిన అవసరం ఉందన్నారు. కవిత ఎం పీ గా గెలిపిస్తే ప్రైవేట్ యాజమాన్యంలో నడుతున్న కర్మాగారాన్ని పూర్తిగా మూసి వేశారని, చక్కర కర్మాగారం పునః ప్రారంభించాలని, అరవింద్‌ను గెలిపిస్తే చిత్త శుద్ధి కరువైందని అసహనం వ్యక్తం చేశారు. ఐదు రోజుల్లో పసుపు బోర్డ్ తీసుకు వస్తా అని ఐదేళ్ల అయినా తీసుకు రాలేని నిస్సహాయ నాయకుడని ఆరోపించారు. మోడీ రైతాంగం ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పి రసాయనాలు, పెట్రోల్, విత్తనాల ధరలు పెంచి పెట్టుబడి నీ రెండింతలు చేశారనీ విమర్శిం చారు. ఖాయిల పడిన పరిశ్రమలను తెరిచే అవకాశం ఉన్నప్పటికీ చక్కర కర్మాగారం పునః ప్రాంభించెందుకు ఐదేళ్లుగా అరవింద్ ఎటువంటి కృషి చేయలేదన్నారు. గల్ఫ్ కార్మికులు తెలంగాణ నుంచి 15 లక్షల మంది గల్ఫ్ లో ఉపాధి పొందుతూ పదేళ్ళలో లక్ష కోట్లకు పైగా విదేశి మరక ద్రవ్యం రూపంలో ఆదాయం సమకూర్చిన గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం కేంద్రం ఒక్క రూపాయి ఖర్చు చేయలేదన్నారు. చక్కర కర్మాగారాన్ని పునః ప్రారంభించాలని ఆది నుంచి కోట్లాడుతున్నానని, సీఎం రేవంత్ రెడ్డి చక్కర కర్మాగారం పునః ప్రారంభించేందుకు రాగానే కమిటీ వేశారని ఆయన గుర్తు చేశారు. వచ్చే ఏడాది నుంచి చక్కర కర్మాగారం ప్రారంభిస్తాం అని హామీ ఇచ్చారు. రైతుల పై భారం లేకుండా ప్రీమియం రాష్ట్ర ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి పంటల బీమా పథకం అమలు చేస్తామన్నారు. స్వామి నాథన్ కమిటీ సిఫార్సులకు అనుగుణంగా కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తాం అని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ వరి ధాన్యం మద్దతు ధరకు రు.500 బోనస్ ఇస్తుందని ఆయన అన్నారు. రైతుల అప్పునకు రాష్ట్ర ప్రభుత్వం పూచికతుగా ఉండి, పంట రుణాలు అందిస్తుందన్నారు. గల్ఫ్ కార్మికుల పిల్లలకు ఉచిత విద్య అందజేస్తామని, బీడీ కార్మికులకు కటాఫ్ తేదీ ఆంక్షలు లేకుండా రు.2,000 నుంచి రు.4,000 పెన్షన్ అందజేస్తాం అన్నారు. ఇదిలా ఉండగా సుదర్శన్ రెడ్డి జూన్ లో మంత్రి గా బాధ్యతలు చేపట్టబోతున్నారని తెలుపుతూ రెండు లక్షల మెజారిటీతో కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. వ్యవసాయ కళాశాల, హార్టికల్చర్ కలశాల ఏర్పాటు చేస్తామని, బోధన్ నియోజక వర్గంలో అత్యధిక మెజారిటీ సాధించి కాంగ్రెస్ విజయానికి బాటలు వేయాలని జీవన్ రెడ్డి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్బిన్ బిన్ హామ్దాన్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హామీలన్నీ అమలుపారుస్తాం

**రెండు లక్షల రుణమాఫీ ఎన్నికల తరువాత**



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ కేంద్రములోగల ఎస్ ఆర్ గార్డెన్ ఫంగ్షన్ హాల్లో, మాక్లూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి, తాడిపత్రి జీవన్ రెడ్డీ హాజరయ్యారు ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ కచ్చితంగా నెరవేరస్తుందని, రెండు లక్షల రుణమాఫీ ఎన్నికల కోడ్ యున్నదున,నెరవేర్చలేదని, ఎన్నికలవ్వగానే ఒకేసారి రెండూలక్షల రుణమాపి చేయడం జరుగుతుందని అన్నారు. ఆర్మూర్ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ రెడ్డి ఆర్మూర్ నియోజక వర్గం నుండి రానున్న పార్లమెంట్ ఎలక్షన్లో, 30000 మెజారిటీ ఇస్తారని గట్టి నమ్మకం ఉందని అన్నారు . పసుపు బోర్డ్ పెరు చెప్పి అబద్ధపు వాగ్దానాలు చేసి కనీసం నల్ల బోర్డ్ కూడా ఏర్పాటు చేయలేదని , పసుపు పంట రైతుల సెంటిమెంటు దాన్ని అవకాశంగా చేసుకొని, ఓట్లు ధన్నుకొని బీజేపీ పార్టీ నుండి ధర్మపురి అరవింద్ గెలిశారని .ఇప్పుడు పసుపు రైతులను పసుపు బోర్డ్ ని పట్టించుకునే నాధుడు లేడని అని ధ్వజమెత్తారు.గతంలో వైయస్ పాలనలోనే ఉచిత కరెంటు, ఉచిత విద్య,పేదలకు ఇల్లు కట్టించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని,మోటార్లకు మీటర్లు పెట్టే బిజెపి కావాలా,ఉచిత కరెంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలా అని ప్రజల్లో చెప్పగలగాలి అప్పుడే మన విజయ అవకాశాలు ఉంటాయి అన్నారు. గల్ఫ్ కార్మికుల, బీడీ కార్మికుల, రైతు కార్మికుల సంక్షేమానికి, కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు .వినయ్ రెడ్డి ఓడిపోయినంత మాత్రాన కార్యకర్తలు అధైర్య పడవద్దని,నన్ను ఎంపీ గా గెలిపించండి వినయ్ రెడ్డికి, మీకు,అండగా ఉండి,ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గలను దత్తత తీసుకొని, అభివృద్ధి పరుస్తానని అన్నారు. కార్యక్రమములో మరో ముఖ్య అతితులు మాజీ మంత్రి ప్రస్తుతం బోధన్ ఎమ్మెల్లె సుదగర్శన్ రెడ్డి, ఉర్దు అకాడమీ అధ్యక్షులు తహర్ బిందార్ ఉందాన్. మాజ ఎమ్మెల్సి ఆకుల లలిత రాఘవేందర్. ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరీ వినయ్ రెడ్డి,మాజీ మాజీ గ్రంధాలయం అధ్యక్షులు మార చంద్రమోహన్, మాక్లూర్ మండల కాంగ్రెస్ పాటి అధ్యక్షులు రవిప్రకాష్, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్ష లు వెంకటేశ్వర్ రావు, పంచాతి రాజ్ అధ్యక్షులు గంగాధర్ గౌడ్, మాక్లూర్ సొసైటీ అధ్యక్షులు బూరోళ్ల అశోక్, మాజీ అధ్యక్షులు దయాకర్ రావు, మండల అన్ని శాఖల యువజన అధ్యక్షులు, జిల్లా నాయకులు, మండల సీనియర్ నాయకులు,యువజన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో మహిళ ఆత్మహత్య..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



కూతురు పెళ్లి చేయడమే కాకుండా,ఇల్లు కట్టడంతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయని బాధపడుతూ ఓ మహిళ చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఎడపల్లి మండలం లోని మంగల్పహాడ్ గ్రామంలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి...మంగల్పహాడ్ గ్రామానికి చెందిన పోలేపల్లి ఇంద్రజ (40)కి ముగ్గురు పిల్లలు పెద్దకూతురుకు గత మూడు సంవత్సరాల క్రితం వివాహం చేయడమే కాకుండా ఇల్లు సైతం కట్టారు.దీంతో వారికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవ్వడమే కాకుండా మిగతా ఇద్దరు పిల్లల గురించి తరచూ భర్తతో చర్చిస్తూ బాధపడేది.ఈ క్రమంలో శుక్రవారం ఉదయం ఉపాధి హామీ పనులకు వెళుతున్నట్లు తెలిపి గ్రామ శివారులోని చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై తెలిపారు.పోలేపల్లి ఇంద్రజ భర్త అశోక్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# మీడియాపై పోలీసుల జులుం

**దురుసుగా ప్రవర్తించిన ఏసీపీ పై చర్యలు తీసుకోవాలని కలెక్టరేట్ ఏవోకు ఫిర్యాదు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రైతులు, మీడియాపై పోలీసులు జులుం ప్రదర్శించారు. ముఖ్యంగా నిజామాబాద్ ఎసిపి రాజవెంకట రెడ్డి ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తున్నారంటూ వంద మీటర్ల దూరంలో ఉండాలంటూ అత్యుత్సాహాన్ని ప్రదర్శించి నిజామాబాద్ మీడియా పాయింట్ వద్ద దౌర్జన్యానికి దిగారు. అనవసరంగా రెచ్చి పోయి రైతులను లాగి దూరంగా నెట్టి వేసారు. జర్నలిస్టుల విధులకు ఆటంకం కలిగిస్తూ వీడియో జర్నలిస్టులను అడ్డుకున్నారు. మీడియా పాయింట్ వద్ద నుంచి అటు రైతులను, ఇటు జర్నలిస్టులను తరిమేశారు. ఈ క్రమంలో పోలీసులకు రైతులకు మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది.

జర్నలిస్టులకు, పోలీసులకు సైతం వాగ్వివాదం జరిగింది. బీజేపీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి, సిట్టింగ్ ఎంపీ ధర్మపురి అరవింద్ తో కలిసి నామినేషన్ వేసి వచ్చిన పసుపు రైతులు రైతు సమస్యలపై మీడియా పాయింట్ వద్ద తమ సమస్యలను జర్నలిస్టులకు వివరిస్తుండగా పోలీసులు అనవసరంగా జోక్యం చేసుకుని వివాదానికి తెరలేపారు. పోలీసుల తీరుపై అటు జర్నలిస్టు సంఘాలు కలెక్టరేట్ ఏవో కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఎసిపి రాజా వెంకట రెడ్డి పై చర్యలు తీసుకోవాలని కోరారు. మరో వైపు రైతులు ఎంపీ అరవింద్ కు తమ పై పోలీసులు చేసిన దౌర్జన్యం దృష్టికి తీసుకువచ్చారు. కాంగ్రెస్ పార్టీకి పోలీసులు తొత్తులుగా వ్యవహరించడం వల్లే పోలీసులు తమపై దాడికి ఒడిగట్టారని పసుపు రైతులు ఆరోపిస్తున్నారు. కలెక్టరేట్ ఏవో కు ఫిర్యాదు చేసిన వారిలో జర్నలిస్టు యూనియన్ నాయకులు భూపతి, రజినీకాంత్, శేఖర్, బాల కుమార్, కిషోర్ గంగారెడ్డి తదితరులు ఉన్నారు.

# జాన్కంపేట్ సీటీసీలో అభయాంజనేయ విగ్రహ ప్రతిష్ఠాపన...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి మండలంలోని జానకంపెట్ గ్రామ శివారులోని కమిషనరేట్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లో నూతనంగా నిర్మించిన అభయాంజనేయ ఆలయంలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో సిటిసి ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ మస్తాన్ అలీ,సిఏఆర్ కామాండెంట్ శంకర్ నాయక్, సిఎఆర్ ఎసిపి నాగయ్య తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించగా గత రెండు రోజులుగా కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా గురువారం ఆలయం వద్ద వేద పండితులు గణపతి పూజ, పుణ్యవచనం, ఋత్విక వర్ణం, రక్షా బంధనం, యాగశాల ప్రవేశం, ఆదిత్యాది నవగ్రహ, వాస్తుదేవత మాత్రిక క్షేత్రపాలక, జలాదివాసం, ఫలపుష్ప శయ్యాది వాసం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే శుక్రవారం యంత్ర స్థాపన, విగ్రహ స్థాపన,శిఖర స్థాపన, పుణ్య ప్రోక్షణ, తదితర కార్యక్రమాలు నిర్వహించారు.చిలుకూరు బాలాజీ శివాలయం ప్రధాన అర్చకుడు, ఎడపల్లి శ్రీరామ మఠం వంశజులు సురేష్ ఆత్మరాం మహరాజ్ ఆధ్వర్యంలో అయోధ్య నుండి గురువారం శ్రీరామ చంద్రుల విగ్రహాలు రావడంతో శుక్రవారం అభయాంజనేయ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం చేపట్టినట్లు వేదపండితులు తెలిపారు. సీటీసీ లో నిర్మాణం చేపట్టిన అభయాంజనేయ ఆలయం అక్కడి సిబ్బంది, అధికారుల ప్రోత్సాహంతో చేపట్టడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిటిసిఆర్ఐ శ్రీపాల్, అడ్మిన్ సిఏఆర్ ఆర్ఐ వెంకట్, ఆర్ఐశ్రీనివాస్, ఆర్ఎస్ఐ దేవిసింగ్, ఏఆర్ఎస్ఐ కోటేశ్వరరావు,ఏఆర్ హెచ్సి గోవర్ధన్ రెడ్డి, సిఐవి ఐసి సురేష్, సిటిసి ఏఎస్ఐ గంగాధర్,మాజీ కార్పొరేటర్ సిహెచ్ సాయిలు, గ్రామపెద్దలు ఉప్పుసురేష్, సంగారెడ్డి,మందసంజీవ్, వెల్మల మురళి,ఆలయ అర్చకులు విద్యాసాగర్ శర్మ,దేవి వరప్రసాద్ శర్మ,దీపక్ త్రిపాఠిశర్మ, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతల బతుకులు ఆగమాగం

**అన్నదాతలను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**

**తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలి అన్న రైతులు**



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట్

మెదక్ జిల్లా నిజాంపేట మండలంలోని పలు గ్రామాలలో అకాల వర్షాలు అన్నదాతను ఆందోళనకు గురిచేస్తున్నాయి. కష్టపడి పండించిన పంట అమ్ముకోవడానికి అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మడ గ్రామంలో అకాల వర్షంతో కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసిన ధాన్యం పూర్తిగా తడిసిపోయి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజులుగా అకాల వర్షాలు కురవడంతో దాన్యం కాస్త తడిసిపోయి తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి రైస్ మిల్లులకు తరలించాలని రైతులు కోరుతున్నారు





జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
20-04-2024
4

# పార్లమెంటు నడిస్తే ఢిల్లీలో.. బందు ఉంటే గల్లీలో ఉంటా

**నిజామాబాద్ సెగ్మెంట్‌తో సహా 10సీట్లు గెలుస్తున్నాం**

**కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అబద్ధపు మాటలు చెప్పి ఓట్ల దండుకునేలా చూస్తున్నారు**

**ప్రజలే వీరికి తగిన బుద్ధి చెబుతారు**

**ఎంపి ఎలక్షన్‌లో గెలిస్తేనే కేసిఆర్‌కు బలం**

**కేంద్రంలో కాంగ్రెస్ బలహీనంగా ఉంది**

**బిజేపిని కొట్టేది బిఆర్ఎస్ ఒక్కటే**

**రాముని పేరు చెప్పుకొని ఓట్లు ఆడుకుంటున్న బిజెపి**

**మేము కూడా రామ భక్తులమే.. ఇక్కడున్న వారంతా రాముని భక్తులే**

**మన బ్రతుకులు మారాలంటే బిఆర్ఎస్ రావాలి**

**నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ పార్టీ సమావేశంలో ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్**





టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపిస్తే నియోజకవర్గం అభివృద్ధి కోసం పార్లమెంట్లో జరిగే సమావేశాలు సమయంలో ఢిల్లీలో ఉంటానని, సమావేశాలు లేని సమయంలో స్థానికంగా గల్లీలలోనే ప్రజలతో ఉంటార నని భారత రాష్ట్ర సమితి పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. ఆయన నామినేషన్ సందర్భంగా నిజామాబాద్ జిల్లా పాత కలెక్టరేట్ నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ... బిజెపి, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థులను ప్రజలు గమనిస్తున్నారన్నారు. బిజెపి అభ్యర్థి ఇంతకుముందు జిల్లాకు ఎంపీగా ప్రజలకు ఇచ్చిన పసుపు బోర్డు హామీని తుంగలో తొక్కాడని తెస్తానని ఇప్పటికి నెరవేర్చలేదన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రొద్దున లేస్తే పాకిస్తాన్, ఇండియా, హిందూ, ముస్లిం, రోహింగ్యా, బంగ్లాదేశ్, వాక్యానించడమే తప్ప ప్రజలకు చేసింది శూన్యం అన్నారు. రామ నామం పేరు చెప్పుకొని రాజకీయం చేయడర తప్ప ప్రజలకు మేలుచేసింది ఏమీ లేదని ఆరోపించారు. మనమందరం రాముని కొలుస్తాం... రాజ్యం కోసం రాముడు ఏం చేశాడో తెలుసుకొని రాముని ఆచరణలు అవలంబించాలన్నారు. అసలు బిజెపి నాయకులకు రాముడు గురించి తెలుసా అని ప్రశ్నించారు. రాముడు మంచి తండ్రి, ఒక అన్న, ఒక భర్త, ఒక పరిపాలకుడు, మహా పురుషుడు రాముని లక్షణాలు కానీ మోడీ ప్రభుత్వం ధనవంతులకు ఇంకా ధనవంతుల్నిగా మారుస్తుందని, పేదవాడు పేదవాడిగానే మిగులుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. 15 లక్షలు ఇస్తానన్నాడు ఒక్కొక్కరికి ఎక్కడ అని ప్రశ్నిస్తూ నల్లధనాన్ని వెలికి తీస్తానన్నాడు ఎక్కడ అని అడిగారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకే కుటుంబంలో ఇద్దరు ఎంపీలుగా ఉండి కూడా జిల్లా ప్రజలకు చేసింది శూన్యం అన్నారు. ఐదు సంవత్సరాలు సమయాన్ని వృధా చేసిన ఎంపి అరవింద్, అతని తండ్రి ఇలాంటి వ్యక్తులకు ఎంపీ ఎలక్షన్లో మోడీని అడ్డం పెట్టుకొని ఓట్లు దండుకోవడానికి ప్రచారం చేస్తున్నాడన్నారు. ఇలాంటి ఎంపీని గ్రామాల్లోకి వస్తే తరమిండి కానీ మన ఎంపీ ని గ్రామాల్లోకి వస్తే తరిమికొట్టారన్నారు. కారణం అబద్దం మాటలు చెప్పడం, గ్రామాలకు చేసింది శూన్యమని, అందుకని ప్రజలు తిరగబడ్డారని ఆయన గుర్తు చేశారు. కావున ప్రజలారా ఇప్పుడు వచ్చే ఎలక్షన్లో తగిన గుణపాఠం చెప్పాలని తెలిపారు. ఇకపోతే కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి పోస్ట్ గ్రాడ్యుయేట్ ఉద్యోగస్తుల ఎన్నికల్లో ఎమ్మెల్సీగా ఎన్నుకొని జిల్లాకు ఉద్యోగస్తులకు చేసింది ఏముందని ప్రశ్నించారు. నిజాంబాద్ జిల్లాలో ఏ ఒక్కనాడు అయినా మన గ్రామాలకు మంచి చెడుకు వచ్చాడా.. ? ఐదేళ్లు ఎమ్మెల్సీగా ఉండి చేయలేదు ఇప్పుడు ఎంపీగా ఏం చేస్తాడో చెప్పాలని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి జూట కోర్, 420 హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం పూటకు ఒక మాట మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడంగనే రుణమాఫీ చేస్తానన్నావని, ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికీ 135 రోజులు గడుస్తున్న రుణమాఫీ లేదని ఆయన గుర్తు చేశారు. దీన్ని వాయిదా కింద మళ్లీ ఆగస్టు 15న చేస్తానని మల్లోసారి అబద్ధం ప్రచార మోసపూరిత మాటలు చెప్తున్నాడన్నారు. ఈ మోసపూరిత మాటలు ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ బీజేపీ పార్టీలు అబద్ధపు మాటలు చెప్పి ఓట్ల దండుకునేలా చూస్తున్నారని, వారి మోస పూరిత మాటలు నమ్మకండని బీఆర్ ఎస్ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. ప్రజలు 40 సంవత్సరాలు నుంచి నన్ను ఆదరిస్తున్నారు కాబట్టే రాజకీయంలో రాణిస్తున్నానని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పుడు వచ్చే పార్లమెంట్ ఎలక్షన్ లో నిజామాబాద్ ప్రజలు ఆదరిస్తారని, టిఆర్ఎస్ పార్టీకి ఓటేసి భారీ మెజార్టీతో గెలిపిస్తారని ఆయన ఆశిస్తున్నారు అని తెలిపారు. ఈసారి ఎంపీ ఎలక్షన్లో భారీ మెజార్టీతో గెలిపిస్తే నిజామాబాద్ రూపు రేఖల్ని మార్చేస్తానని భరోసా కల్పించారు. పార్లమెంట్లో కొట్లాడి నిజామాబాద్ జిల్లాకు నిధులు తీసుకువస్తానని, ఏదైతే ఆర్మూర్లో ఎమ్మెల్యే ఉన్నప్పుడు ప్రతిపక్షంలో కోట్లాడి ఆర్మూర్ కు లిఫ్ట్ ఇరిగేషన్, బైపాస్ రోడ్లు, హైవే బ్రిడ్జిలు తీసుకొచ్చిన ఘనత నాకు ఉందని ఆయన గుర్తు చేశారు. అదే పోరాటం అదే స్ఫూర్తి నాలో ఇంకా ఉందని ఆయన గుర్తు చేశారు. కావున వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించండి, సేవకుడిగా పని చేస్తా నిజామాబాద్ జిల్లాలో ఏవైతే పెండింగ్ లో ఉన్న పనులన్నీ తొందరగా కంప్లీట్ చేస్తాను అని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు గంగుల కమలాకర్, శ్రీనివాస్ గౌడ్, మహమూద్ అలీ, ప్రశాంత్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు కెఆర్ సురేష్ రెడ్డి, బాల్కొండ శాసన సభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్, కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మాజీ ఎమ్మెల్యే, నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్తా, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, ఎల్. రమణ, జడ్పీ చైర్మన్ విట్టల్ రావు, బోధన్ మాజీ శాసన సభ్యులు షకీల్ ఆమెర్ సతీమణి అయేష సుల్తానా, జగిత్యాల జడ్పీ చైర్మన్ దావ వసంత, ప్రభాకర్ రెడ్డి, అలీం, రాజేశ్వర్, లోక బాపు రెడ్డి, ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్, నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి జడ్పిటిసిలు, ఎంపీపీలు, పిఎసిఎస్ చైర్మన్లు, సొసైటీ డైరెక్టర్లు, మండలాల అధ్యక్షులు, ఎంపిటిసిలు, సర్పంచులు, ఉపసర్పంచులు, బిఆర్ఎస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల యువజన నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశంలో గందరగోళం

**నిరా సన తెలిపిన ఎంపీటీసీలు**



టైమ్స్ అఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట్

మెదక్ జిల్లా నిజాంపేట మండలంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజిరెడ్డి ఎంపీపీ సిద్ధారాముల అధ్యక్షతన మండల సాధారణ సభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు శాఖల అధికారులు వారి శాఖకు సంబంధించి పలు అంశాలను సమావేశంలో వివరించారు. ఈ సమావేశంలో ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు రాకముందే సమావేశం ముగియడంతో ఆగ్రహానికి గురైన ఎంపీటీసీలు వాగ్వాదానికి దిగి నిరాశన తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీటీసీలు మాట్లాడుతూ సర్వసభ్య సమావేశం మరో రోజు ఏర్పాటు చేయాలని ఎంపీడీవో కు వినతి పత్రాలు అందజేశారు


## పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న మార్కెట్ మాజీ చైర్మన్ సస్పెండ్



టైమ్స్ ఆఫ్ వార్త – బిక్కనూర్

బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అమృతారెడ్డిని బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్టు టిఆర్ఎస్ నాయకులు నాయకులు తెలిపారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామేశ్వరపల్లి సొసైటీ అధ్యక్షులు భూమ్ రెడ్డి, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు అనంత గౌడ్ మాట్లాడారు. ఇటీవల ఆయన పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తూ ఇతర పార్టీలో చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. ఇట్టి విషయాన్ని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ దృష్టికి వెళ్లడం జరిగిందన్నారు. ఆయన ఆదేశాల మేరకు పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పోతిరెడ్డి, నాయకులు కట్టకింది రవీందర్ రెడ్డి, పైతర స్వామి, జిల్లెల రవీందర్ రెడ్డి, మద్ది ప్రమోద్, దాసరి నర్సింహులు,తక్కల మధుసూదన్ రెడ్డి, కేతి మధు, చేపూరి అశోక్ పాల్గొన్నారు

## బిఆర్ఎస్ జిల్లా నాయకులు నలపరాజు పద్మ స్వామి కుమారుడు వివాహం లో మీడియా మిత్రులు



టైమ్స్ ఆఫ్ వార్త – సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం మండల సర్వేల్ గ్రామానికి చెందిన ప్రాముఖ్య వ్యాపారవేత నలపరాజు పద్మ స్వామి కుమారుడి హైదరాబాద్ లో ఫంక్షన్ హాల్ లో బి.ఆర్.ఎస్ జిల్లా నాయకులు నలపరాజు పద్మ స్వామి నూతన వధూవరుణుని ఆశీర్వదించడం జరిగింది. కుమారుడు దీపక్ కుమార్ మౌనిక వివాహంలో మీడియా మిత్రులు బాణం టీవీ యాదాద్రి భువనగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ బోయ అనిల్ కుమార్, మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ కుర్మతి రమేష్, చిలకరాజు లింగస్వామి, టైమ్స్ ఆఫ్ వార్త గజం శ్రవణ్ కుమార్ కలిసి ఆర్థిక శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు

**తెలంగాణ టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్**



టైమ్స్ ఆఫ్ వార్త – సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం చంద్రబాబు జన్మదిన సందర్భంగా పూలబొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేస్తున్న టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్య యాదవ్. టిడిపి అధినేత ఉమ్మడి రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని హైదరాబాద్ జూబ్లీహిల్స్ నివాసం లో శుక్రవారం తెలంగాణ టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ కలిశారు. ఏప్రిల్ 20న చంద్రబాబు 74వ,పుట్టినరోజు సందర్భంగా టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీనివాస్ నాయుడు రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోలంపల్లి అశోక్ తో కలిసి ఐలయ్య యాదవ్ పూల బోకే ఇచ్చి శాలువా కప్పి చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయం అని దేశ రాజకీయాలలో చంద్రబాబు కీలక పాత్ర పోషిస్తారని ఐలయ్య యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## మడేలేశ్వరయ్య స్వామి గుడికి రూ.31,116. ఆర్థిక సాయం

**ఎంపీటీసీల పోరం అధ్యక్షుడు బాల్రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా నిజాంపేట్



మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో మడలేశ్వర స్వామి శీతల దేవి నూతన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమము మరియు కళ్యాణ మహోత్సవం గురించి రజక సంఘానికి ఎంపీటీసీ నంద్యాల బాల్రెడ్డి 31116 ముప్పై ఒక వేయి ఒక వంద పదహారు రూపాయలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు సంగోళ్ల చంద్రం సంగోళ్ల బైరయ్య సంగోల ముత్తయ్య నర్సింలు వెంకయ్య పెద్దయాదగిరి సురేష్ స్వామి రాజు చిన్న యాదగిరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్థాన్ నారాయణపురం మండలం ఎనిమిది గ్రామాల్లో ఐడీ దాడులు



టైమ్స్ అఫ్ వార్త – సంస్థాన్ నారాయణపురం


సంస్థాన్ నారాయణపురం మండలం డీపీవో,యాదాద్రి భువనగిరి ఆధ్వర్యంలో ఎస్‌హెచ్‌ఓ,రామన్నపేట డీటీఎఫ్,యాదాద్రి,ఎస్‌హెచ్‌వో మోత్కూర్,భువనగిరి,ఆలేరు, బృందాలు నారాయణపురం మండలంలోని కొర్రతండా,డాకు తండ,సీత్యతండా,రాధానగర్ తండ,అంగోతు తండ,పొర్లగడ్డ తండా,నారాయణపురం మండలంలోని 8 గ్రామాల్లో ఐడీ దాడులు నిర్వహించారు.కేసులు మరియు 68 లీటర్ల ఐడీ మద్యం,35 కిలోల బెల్లం,మరియు 2200 లీటర్ల వాష్,ను ధ్వంసం చేసి,3ముగ్గురు వ్యక్తులను అక్కడికక్కడే అరెస్టు చేశారు.

# మెదక్‌లో ఘన విజయం సాధించాలి

**మెదక్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి, జహీరాబాద్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ కు బి ఫామ్ అందజేత**

**ఇద్దరు అభ్యర్థులకు దిశా నిర్దేశం సూచించిన కేసీఆర్**

టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి



మెదక్, జహీరాబాద్ గడ్డపై మూడోసారి బీఆర్ఎస్ జెండాను ఎగురవేయాలని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అభ్యర్థులకు సూచిం చారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గురువారం జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్, మెదక్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి బీఫామ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ ఎంపీ స్థానాలను మూడోసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టాలన్నారు. ఎన్నికల ఖర్చుల కోసం రూ.95లక్షల చొప్పున చెక్కులు అందజేశారు. అనంతరం అభ్యర్థులు అధినేత కేసీఆర్ ఆశీస్సులు పొంది, నియోజకవర్గాల్లోని ప్రస్తుత పరిస్థితుల గురించి తెలియజేశారు. అభ్యర్థులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఎంపీగా పోటీ చేసే అవకాశం కల్పించిన కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
20-04-2024


# ఉరుములు మెరుపులతో భారీ వడగళ్ళ వాన

**తడిసిన వడ్ల సంచులు. రాసులు**

**అన్నధాత అతలాకుతలం ఆగమాగం.**

టైమ్స్ ఆఫ్ వార్త-మాక్లూర్

మాక్లూర్ కేంద్రముతో పాటు పలుగ్రామాలలో శుక్రవారం ఉరుములు మెరుపులతో, గాలివాన కురిసింది ఉదయం నుంచి సాయంత్రం 4-00 వరకు ఎండ తీవ్రత, ఉక్కపోత ఎక్కువగాయన్న, ఒకేసారి 5-00 గంటలకు వడగళ్ళ భారీ గాలి వాన కురిసింది దీనితో వరికల్లాలు జలమయమాయ్యాయి. కల్లాలో యున్న వడ్లకుప్పలు తడసినాయి. అలాగే కాంటా (తూకం )వేసిన వడ్ల సంచులు పట్టాలు కప్పినా తడిసి ముద్దనాయి.వడగాళ్ల భారి వాన కురియడముతో కొతకోయని వారిపోలంలో, వరి నెలమట్ట మయ్యింది, వడ్లు కుప్పకుప్పలుగ నేలరాలాయి. దీనితో అన్నదాత ఏమి చేయలేక అన్నామోరామాచంద్ర అంటూ అకాశం వైపు దిగులుగా చూస్తూ బిక్కమొఖం వేసి యున్నారు. ఈ సందర్భముగా రైతులు మాట్లాడుతూ, అకాల వర్షం వలన తడిన వడ్లను,



కాటావేసిన సంచులను, తరుగు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేసి దేశానికి అన్నం పెట్టె రైతన్నను ఆదుకోవాకాని పత్రికముకంగా వేడుకొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

టైమ్స్ ఆఫ్ వార్త - గట్టుప్పల్



ఘట్టుప్పల వాస్తవ్యులు కీ.శే చిట్యాల. రంగయ్య ఇటీవల అనారోగ్య కారణంతో మరణించటం జరిగింది. ఆ కుటుంబానికి అండగా నిలుస్తూ గౌరవ చండూర్ జడ్పీటీసీ సభ్యులు శ్రీ కర్నాటి వెంకటేశం రూ.5000 లు ఆర్థిక సహాయం అందించటం జరిగిందిఈ కార్యక్రమంలో ఘట్టుప్పల పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు పున్న కిషోర్, చేనేత పారిశ్రామిక సంఘం కార్య నిర్వాహక అధ్యక్షులు బావండ్ల శ్రీను గారు, కర్నాటి వెంకటేశం, చెరుకు మురళి గారు, పున్న ఆనంద్, కర్నాటి వీరేశం, పులిపాటి మల్లేష్, చెరుపల్లి నాగేష్, గంజి పెద్దులు, పున్న వెంకటేష్ గార్లు పాల్గొన్నారు.

## యుపిఎస్‌సి మార్కుల జాబితా విడుదల

**టాపర్ ఆదిత్యకు 54.2 శాతం**

**అనిమేష్ ప్రధాన్‌కు 52.69 శాతం**

**దోనూరు అనన్య రెడ్డికి 52.59 శాతం**



**న్యూఢిల్లీ :** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపిఎస్‌సి) నిర్వహించిన ప్రతిష్ఠాత్మక సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో టాపర్ ఆదిత్య శ్రీవాత్సవ 54.27 శాతం సాధించినట్లు కమిషన్ శుక్రవారం విడుదల చేసిన అభ్యర్థుల మార్కుల జాబితా ప్రకారం తెలుస్తున్నది. రెండవ స్థానంలో ఉన్న అనిమేష్ ప్రధాన్ 2023 సివిల్ సర్వీసెస్ పరీక్ష (సిఎస్‌ఇ)లో 52.69 శాతం సాధించారు. సిఎస్‌ఇలో 664 మంది పురుషులు, 352 మంది మహిళలు వెరసి 1016 మంది అర్హత సాధించారు. సిఎస్‌ఇ ఫలితాలను మంగళవారం ప్రకటించారు. యుపిఎస్‌సి ఏటా సిఎస్‌ఇని మూడు దశలుగా ప్రాథమిక, మెయిన్, వ్యక్తిత్వ పరీక్ష (ఇంటర్వ్యూ) నిర్వహిస్తుంటుంది. మొత్తం 2025 మార్కులలో నుంచి మెరిట్‌ను నిర్ధారిస్తార. లిఖిత లేదా మెయిన్ పరీక్షకు1750 మార్కులు, ఇంటర్వ్యూకు 275 మార్కులు ఉంటాయి. లక్నో (యుపి)కి చెందిన 27 ఏళ్ల ఆదిత్యకు మొత్తం 1099 మార్కులు వచ్చాయి. లిఖిత పరీక్షలో 899, వ్యక్తిత్వ పరీక్షలో 200 మార్కులు లభించాయి. ఒడిశా అంగుల్ జిల్లాలోని తాల్చేర్ పట్టణానికి చెందిన అనిమేష్ ప్రధాన్ లిఖిత పరీక్షలో 892, ఇంటర్వ్యూలో 175 మార్కులు వెరసి 1067 మార్కులతో రెండవ ర్యాంక్ సాధించారు. ఆర్థికంగా బలహీన వర్గాల అభ్యర్థిగా పరీక్షకు హాజరైన మూడవ ర్యాంకు విజేత దోనూరు అనన్య రెడ్డికి 1065 మార్కులు (52.59 శాతం) లభించాయి. తెలంగాణ మహబూబ్‌నగర్‌కు చెందిన అనన్యకు మెయిన్‌లో 875, ఇంటర్వ్యూలో 190 మార్కులు వచ్చాయి. నాలుగవ ర్యాంకు విజేత పికె సిద్ధార్థ్ రామ్‌కుమార్‌కు లిఖిత పరీక్షలో 874, ఇంటర్వ్యూలో 185 వెరసి 1059 మార్కులు (52.29 శాతం) లభించాయి. రుహాని 1049 మార్కులు (51.8 శాతం)తో ఐదవ ర్యాంకు పొందింది. ఆమెకు లిఖిత పరీక్షలో 856, ఇంటర్వ్యూలో 193 మార్కులు వచ్చాయి. ఇది ఇలా ఉండగా, 240 మంది అభ్యర్థులను రిజర్వ్‌డ్ జాబితాలో ఉంచినట్లు యుపిఎస్‌సి తెలిపింది.

## బాల్య వివాహాలు చేయొద్దని అడ్డుకున్న అధికారులు


**వెంటనే స్పందించిన ఎస్సై మహమ్మద్ గౌస్**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి కొల్చారం

మెదక్ జిల్లా కొల్చారం మండలంలో ఒక గ్రామంలో బాల్య వివాహాన్ని చేస్తున్నారన్న సమాచారంతో పోలీసులు అధికారులు అడ్డుకున్నారు. పోల్చారం గ్రామంలో బాలికకు వివాహం చేస్తున్నారంటూ బాలికకి ఇప్పుడే పెళ్లి చేసే వయసు లేదంటూ గుర్తు తెలియని వ్యక్తి టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వగా వెంటనే గ్రామానికి చేరుకున్న ఎస్ఐ మహమ్మద్ గౌస్. బాలికను పోలీస్ స్టేషన్ కు తరలించి కౌన్సెలింగ్ ఇచ్చి ఐసిడిఎస్ అధికారులకు అప్పగించారు. బాలికకు వయసు నిండే వరకు వివాహం చేస్తే బాగుంటుంది లేదంటే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మెదక్ లో సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ

**ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి కొండ సురేఖ**



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ పట్టణంలో ఈ నెల 20న సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను రాష్ట్ర మంత్రి కొండ సురేఖ శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. సీఎస్ఐ గ్రౌండ్లో ఎలిపాడ్ పరిశీలించారు. సి ఎస్ ఐ చర్చి గ్రౌండ్ నుండి ఎల్యాడ్ ఎల్యాడ్ నుండి కలెక్టరేట్ అక్కడి నుండి రాందాస్ చౌరస్తా వరకు నిర్వహించే రోడ్ షో. ప్రాంతాలను పరిశీలించారు. మీటింగ్ గురించి స్థానిక నేతలను అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సుప్రభాత్రావు రమేష్ రెడ్డి జీవన్రావు ఉన్నారు.

## బిఆర్ఎస్ షాక్ కాంగ్రెస్ పార్టీలో చేరిన మండల పార్టీ అధ్యక్షులు

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా రామయంపేట్



మెదక్ జిల్లా రామంపేట మండలంలో టిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. శుక్రవారం మండల పార్టీ అధ్యక్షులు బండారు మహేందర్ రెడ్డి పార్టీకి రాజీనామా చేశారు. మెదక్ జిల్లా కేంద్రంలో మంత్రి కొండ సురేఖ సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ బండర్ మహేందర్ రెడ్డికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బండారు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి చూసి పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు

# లంకె బిందెలు ఉన్నాయని వచ్చాడా? అధికారంలోకి కాళీ బిందెలు ఉన్నాయని వచ్చాడా?

**సీఎం రేవంత్ రెడ్డి పై ఘాట్ వాక్యాలు చేసిన రఘునందన్ రావు**

**కెసిఆర్ ఇంట్లో నుంచే మరికొందరు జైలుకు వెళ్తారు అన్నారు**

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి



శుక్రవారం నంగునూర్ మండలం కోనాయి పల్లి వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన అనంతరం ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. హరీష్ రావు గట్టు మీద నిల్చున్నారని.. కాంగ్రెస్‌లోకి పోతారా?.. అందులోనే ఉంటారా? మునుముందు తేలనుందన్నారు. బీఆరెస్ ఎమ్మెల్సీ కవిత బాటలోనే కేసీఆర్ ఇంట్లో మరికొందరు త్వరలోనే జైలుకెళ్లక తప్పదని బీజేపీ మెదక్ అభ్యర్థి రఘునందన్‌రావు కీలక వ్యాఖ్యలు చేశారు.రేవంత్ రెడ్డి గెలిచి నాలుగు నెలలు అయినా రూ.4 వేల పించన్ ఇవ్వలేదన్నారు. రేవంత్ రెడ్డి లంకె బిందెలు ఉన్నాయని అధికారంలోకి వచ్చాడా?.. లేదా ఖాళీ బిందెలు ఉన్నాయని అధికారంలోకి వచ్చాడా? అని వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఒక్క ముదిరాజ్ ఎమ్మెల్యే గెలిస్తే ఎందుకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. రేవంత్ రెడ్డి డిసెంబర్ 9 న రెండు లక్షల రుణమాఫీ చేస్తానని నేటికీ రుణమాఫీ చేయలేదని విమర్శించారు. ఈ దేశం బాగుండాలి అంటే బీజేపీ గెలవాలన్నారు.ఇంకా ఐదేండ్లు ఉచిత రేషన్ బియ్యం అందిస్తామన్నారు. మోదీ రైతులకు సబ్సిడీతో ఎరువుల బస్తాలు అందించారన్నారు. 39 ఏండ్లుగా సిద్దిపేటలో కేసీఆర్ కుటుంబ పాలన సాగుతోందని విమర్శించారు. కేసీఆర్ అంటే కాళేశ్వర రావు అంటారని, కానీ నంగునూర్‌లోని ఒక్క చెరువులో నీళ్ళు లేవని విమర్శించారు. ఈ ఎన్నికలు కవితను తీహార్ జైలు నుంచి బయటకు తెచ్చే ఎన్నికలు కావన్నారు. రఘునందన్‌రావు దుబ్బాకలో ఓడిపోవడం ఎంత నిజమో కామారెడ్డిలో కేసీఆర్‌ను బీజేపీ వాళ్లు ఓడించింది అంతే నిజమన్నారు. తెలంగాణలో ఆడపిల్లలు లిక్కర్ దందా నడపరన్నారు. రూ.1600 కోట్ల కేంద్ర నిధులతోనే సిద్దిపేట నుంచి ఎలకతుర్తి వరకు కేంద్ర నిధులతో రోడ్ పనులు నడుస్తున్నాయన్నారు. దేశంలోని ఇస్లామిక్ తీవ్రవాదం పోవాలి అంటే.. హిందూ మత రక్షణ జరగాలి అంటే నరేంద్ర మోడీ గెలవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కులం పేరుతో చేస్తున్న రాజకీయాలను తిప్పి కొట్టాలని రఘునందన్ రావు పిలుపునిచ్చారు.

## ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి

**సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటరావు**

టైమ్స్ ఆఫ్ వార్త- జాజిరెడ్డిగూడెం



ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ధాన్యం కొనుకోలు కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని పరిశీలించి కొనుగోలు కేంద్రంలో నేటి వరకు వచ్చిన ధాన్యం వివరాలను కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు.కొనుగోలు కేంద్రంలో బస్తాలు అందుబాటులో ఉన్నాయా అదేవిధంగా లారీల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఐకెపి నిర్వాహకులు తమకు ధాన్యం ఎగుమతికి రోజువారిగా నాలుగు లారీలు కావాలని కలెక్టర్ ను కోరారు.ఆయన సివిల్ సప్లై అధికారులకు ధాన్యం ఎక్కువ ఉన్న కేంద్రాలకు లారీలు ఎక్కువగా పంపించాలని తెలియజేశారు. రైతులను పిలిచి ఏమైనా సమస్యలు ఉన్నాయా అన్ని రకాల వసతులు కల్పి స్తున్నారా అని వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఎటువంటి ఇబ్బందులకు గురైన తమకు తెలియజేయాలని సూచించారు. రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యాన్ని తీసుకువచ్చి సరైన మద్దతు ధరను పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ జె శ్రీనివాసులు, మండల వ్యవసాయ అధికారి శశిధర్ రెడ్డి,మండల ఎంపీడీవో సందీప్ కుమార్,ఏపిఎం మల్లేష్, ఏఈఓ శోభారాణి,పిఆర్ఏఈ అశోక్,ఆర్ఐ కరుణాకర్,ఐకెపి నిర్వాహకులు కృష్ణవేణి,రైతులు పాల్గొన్నారు.

## 'మాట ఇస్తే తప్పే మనిషిని కాదు అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయిస్తా

**మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి రామంపేట



మెదక్ జిల్లా రామంపేట మండలం ఆర్ వెంకటాపూర్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పర్యటించారు. ఇటీవల గుర్తు తెలియని దుండగులు అంబేద్కర్ విగ్రహం చేయడంతో విషయం తెలుసుకున్న మైనంపల్లి హనుమంతరావు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఎస్సీ కాలనీకి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు సామరస్యంగా సమస్య పరిష్కరిస్తామని త్వరలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ కుల మత విభేదాలు పెట్టుకోకుండా గ్రామంలో ప్రశాంత వాతావరణంలో ఉండాలని మీకు తొందరలోనే కచ్చితంగా కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని మాటిచ్చారు

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
20-04-2024


# పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వ్యయ రికార్డులను పటిష్టంగా నిర్వహించాలి

టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి



ఎన్నికల వ్యయ పరిశీలకులు సునీల్ కుమార్ రాజ్ వాన్షి ఐ అర్ ఎస్ ఎన్నికలకు సంబంధించిన ఖర్చుల రికార్డులను పటిష్టంగా నిర్వహించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు సునీల్ కుమార్ రాజ్ వాన్షి ఐ అర్ ఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం వ్యయ పరిశీలకులు సునీల్ కుమార్ రాజ్ వాన్షి ఐ అర్ ఎస్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మెదక్ పార్లమెంట్ నియోజక వర్గ నోడల్ అధికారులు,ఎస్ ఎస్ , ఎఫ్ ఎస్ టి ,వి వి టి టీమ్ సభ్యులు, ఎన్నికల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యయ పరిశీలకుడు మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవర్గంలో ని 7 అసంబ్లీ సెగ్మెంట్లలో సహాయ వ్యయ పరిశీలన అధికారులతో సమన్వయం చేసుకొని ఆర్ ఓ స్థాయిలో ప్రతిరోజు వ్యయ నివేదికలను క్రోడీకరించుకోవాలని అన్నారు. అకౌంటింగ్ టీంలు అకౌంట్ వివరాలను నమోదు చేయాలన్నారు.ఎన్నికల సంఘం నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తూ మెదక్ పార్లమెంట్ స్థానానికి పోటీ చేయు రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఆమోద, ఆమోద యోగ్యం కాని ప్రతి ఖర్చుల వివరాలను సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ టీమ్, వి.ఎస్.టి., వి.వి.టి లు సెగ్మెంట్ల వారిగా నమోదు చేయాలన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ద్వారా నిర్వహించు ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు, రోడ్ షోలు అన్నింటిని వీడియో సర్వేయలెన్స్ టీం సభ్యులు రికార్డింగ్ చేసి వీడియో పరిశీలన సభ్యుల ద్వారా సదరు వీడియో పరిశీలించి వివరాలను అకౌంటింగ్ టీం సభ్యులతో సమన్వయం చేసుకోని షాడో అబ్జర్వేషన్ రిజిస్టర్ లో తప్పకుండా నమోదు చేసి పూర్తి వివరాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించాలన్నారు. జిల్లా రిటర్నింగ్ అధికారి/ కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ర్యాలీ లు, సమావేశాలు ద్వారా నిర్వహించిన పార్టీ, ప్రచార ఖర్చులు నిర్ణయించిన ధరల ప్రకారం నమోదు చేయాలని అన్నారు. పోటీ చేయు అభ్యర్థులు తమ ప్రచార వ్యయ ఖర్చుల వ్యయ అకౌంట్ లు, రిష్టర్ లు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. వ్యయ పరిశీలకులు అభ్యర్థుల ఖర్చులను నామినేషన్ వేసిన తర్వాత ఎన్నికల సందర్భంగా, ఎన్నికల అనంతరం పరిశీలన చేయనున్నారని, పరిశీలనకు మధ్య మూడు రోజుల వ్యవధి ఉండాలని స్పష్టం చేశారు.స్టాటిక్ సర్వేలేన్స్ టీం నిర్వహణను పరిశీలించి నిఘా బృందాలు సమర్థంగా నిబద్ధతతో విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలను పక్కగా పాటించాలన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని, డబ్బు, మద్యం ఇతర వస్తువుల పంపిణీ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ బాలస్వామి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు,సిద్దిపేట అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్,అదనపు ఎస్పీ మహేందర్, ఏ అర్ ఓ లు, నోడల్ అధికారులు,ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్న మోడీని ఓడించాలి

### సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) కేంద్ర కమిటీ సభ్యులు గోకినపల్లి వెంకటేశ్వర రావు




టైమ్స్ఆఫ్ వార్త–వరంగల్ జిల్లా:

ఎన్నో పోరాటాల ఫలితంగా, మరెందరో త్యాగాల స్ఫూర్తితో నేడు కొనసాగుతున్న ప్రజాస్వామ్య ప్రక్రియను ధ్వంసం చేస్తున్న మోడీ సర్కార్ ను ఓడించాలని సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్(ప్రజాపంథా) కేంద్ర నాయకులు గోకినపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య కార్యకర్తల ఎన్నికల జనరల్ బాడీ సమావేశం నేడు మహబూబాబాద్ లో జిల్లా నాయకులు పూనెం ప్రభాకర్, చిర్ర సూరిల అధ్యక్షతన జరిగింది. అమర వీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ ఉమ్మడి వరంగల్ జిల్లా జనరల్ బాడికి ముఖ్యఅతిథిగా హాజరైన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... మూడోసారి మోడీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగం అది ఇచ్చిన హక్కులు రద్దు చేయబడతాయని, మధ్యయుగాలనాటి మూఢవిశ్వాసాలను పెంచే మనుధర్మాన్ని తీసుకురానున్నారని అన్నారు. పెరిగిన శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధిని చూడ నిరాకరించే అంధభక్తులను తయారు చేయడమే మోడీ లక్ష్యమని అన్నారు. రాజ్యాంగ సంస్థలైన ఎన్నికల సంఘం, న్యాయవ్యవస్థ, దర్యాప్తు సంస్థలను నిర్వీర్యం చేసి హిందూ భక్తులతో నింపి వేశారని అన్నారు. ప్రతిపక్ష పార్టీలలో ఉన్న నాయకులను బెదిరించడానికి అవినీతి ముద్రలు వేస్తూ, అరెస్టులు చేస్తూ జైలుకు పంపటం సర్వసాధారణంగా మారిందని అన్నారు. ఎంత అవినీతిపరులైన బిజెపిలో చేరితే నీతిమంతులుగా మారుతున్నారని వారిపై విచారణలు కూడా లేవని అన్నారు. రాజకీయ రంగంలో ఓటు ద్వారా బిజెపిని ఓడించగానే సరిపోదని దాని మాతృ సంస్థ అయిన ఆర్ఎస్ఎస్ అది చెస్తూన్న విషపు ప్రచారాన్ని అడ్డుకోవాలని ప్రజాస్వామ్య లౌకిక భావాలను పెంపొందించాలని పిలుపునిచ్చారు. విప్లవం ద్వారానే ప్రజల సకల సమస్యలు పరిష్కారం అవుతాయి తప్ప ప్రత్యామ్నాయ మార్గాలు లేవని ఆయన అన్నారు. సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్(ప్రజాపంథా) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాయం చిన్న చంద్రన్న, గడ్డం సదానందంలు మాట్లాడుతూ దేశ సహజ సంపదను లూటీ చేసి అంబానీ, ఆదానీ లాంటి కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతున్నారని విమర్శించారు. వనరుల లూటీకి అడ్డుపడుతున్న ఆదివాసీలను, నక్సలైట్లను బూటకపు ఎన్ కౌంటర్ల పేరా చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, జిల్లా నాయకులు ముంజంపల్లి వీరన్న, బిల్లాకంటి సూర్యం, బోట్ల రాకేష్, బి.నరసింహారావు మైదంపాణి, డివిజన్ నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు, ఉడుగుల రాములు, అశోక్, పసునూరి రాజు, ఈక బిక్షం, కత్తుల కొమరయ్య, కె.భాస్కర్ రెడ్డి, ఆవుల కట్టయ్య, సేగ్గం యాకయ్య, జక్కుల యాకయ్య, ఇరుగు అనిల్, ఈరెళ్ళి మల్లేష్, అలవాల నరేష్, ఫైండ్ల యాకయ్య తదితరులు ప్రసంగించారు.

## భువనగిరిగడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయం

### మాజీ మంత్రి వర్యులు,సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త– జాజిరెడ్డిగూడెం



భువనగిరి గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని మాజీ మంత్రి వర్యులు,సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా క్యామ మల్లేష్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని అర్వపల్లి శ్రీ యోగానంద లక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ప్రచార రథాలకు ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్,తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్,సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి మాట్లాడుతూ...పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీలో ఎవరికి ఎవరు వెన్నుపోటు పొడుస్తారన్నది తెలియదన్నారు. బిఆర్ఎస్ పార్టీ లేకుండా చేయడం ఎవరితరం కాదని అలనాటి చంద్రబాబు లాంటి నాయకులను తరిమేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీకి ఉందన్నారు.నేడు రేవంత్ పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని ప్రజలు పాలన చేయమంటే తప్పించుకొని తిరుగుతున్నారని విమర్శించారు.రైతులు కరువుతో అల్లాడుతున్నారని రైతులకు నీళ్లు ఇవ్వకుండా మోసం చేశారని విమర్శించారు.భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ అభ్యర్థి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి క్యామ మల్లేష్ ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ సందర్భంగా స్థానిక జెడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్, మండల నాయకులు గజమానులతో ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి,గాదరి కిశోర్,క్యామ మల్లేశ్ లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ లు గుజ్జ దీపికా యుగేందర్ రావు, ఎలినినేటి సందీప్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ వివిధ మండల అధ్యక్షులు,స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమా నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

### ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి జగదీశ్వర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి



ఎన్నికల నిబంధనల మేరకే రాజకీయ పార్టీలు ప్రచారం చేయాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని నర్సాపూర్ ఆర్డీవో, ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి జగదీశ్వర్‌రెడ్డి హెచ్చరించారు.నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మొత్తం ఓటర్లు 2,26,762 మంది ఉన్నారని, అందులో పురుషులు 1,10,037 ఉండగా మహిళలు 1,16,719 మంది ఉన్నారని తెలిపారు. ఇతరులు ఆరుగురు ఉన్నారని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల కంటే 4,790 మంది ఓటర్ల సంఖ్య పెరిగిందని వెల్లడించారు. నర్సాపూర్ నియోజకవర్గంలో 307పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కరపత్రాలు, పోస్టర్లు ప్రింట్ చేయిస్తే వాటిపై ఖచ్చితంగా ప్రచురణ కర్త పేరు, ఎన్ని ప్రింటు చేశారనే సమాచారం అభ్యర్థులు వాటిపై వేయించాలని సూచించారు. ర్యాలీలు, సభలు, ఇతర కార్యక్రమాలకు రెండు రోజుల ముందు సంబంధిత అధికారుల వద్ద అనుమతి తీసుకోవాలని తెలిపారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తున్నట్లు తెలిస్తే తమకు ఫిర్యాదు చేయాలని ఆర్డీవో సూచించారు. మెదక్ పార్లమెంటు ఓట్ల లెక్కింపును జూన్ 4న నర్సాపూర్‌లోనే నిర్వహించనున్నట్లు ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. నర్సాపూర్‌లోని బీవీఆర్ఐటీ లో నర్సాపూర్, గజ్వేల్, మెదక్, సిద్దిపేట, దుబ్బాక నియోజకవర్గాల ఓట్లు లెక్కించనుండగా, సంగారెడ్డి, పటాన్‌చెరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఓట్లను గిరిజన గురుకులంలో లెక్కించనున్నట్లు తెలిపారు.

### ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి

చెక్‌పోస్టుల వద్ద ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు సునీల్‌కుమార్ రాజ్‌వాన్ష్ పేర్కొన్నారు. గురువారం నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని మల్లన్నగుడి, శభాషపల్లి, మల్కాపూర్ ఎస్ఎసటీ చెక్‌పోస్టులను తనిఖీ చేశారు. చెక్‌పోస్టుల వద్ద ఉన్న రికార్డులను పరిశీలించి స్థానిక సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయనవెంట ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దార్లు కమలాద్రి, శ్రీనివాసచారి తదితరులు ఉన్నారు.

## పిడుగు పాటుకు బాలుడి అపస్మారక స్థితి.. ఆసుపత్రికి తరలింపు..

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి



అకాల వర్షంతో పాటు గాలి దుమారంతో కూడిన పిడుగుపాటు కొద్ది దూరంలో పడడంతో దాన్ని ప్రత్యక్షంగా చూడడంతో ఓబాలుడు అపస్మారక స్థితిలోకి వెళ్లిన ఘటన ఎడపల్లి మండలంలోని జానకంపెట్ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... శుక్రవారం ఉదయం నుండి ఎండలు దంచికొట్టగా, సాయంత్రం వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఎండ పోయి మేఘాలు కమ్ముకున్నాయి. ఉరుములు మెరుపులతో వర్షం ప్రారంభమైంది.ఈ క్రమంలో గ్రామానికి దగ్గరలో పెద్దపెద్ద శబ్దాలతో మెరుపులతో కూడిన పిడుగు పడింది.అదేసమయంలో వర్షానికి ఇంటిపై ఆరబెట్టిన బీడీలు చుట్టే ఆకును తొలగించెందుకు ఇంటి స్లాబుపై 10సంవత్సరాల వయస్సు గల యంబ హరీష్ తో పాటు బాలుని తల్లి వెళ్లగా మెరుపులతో కూడిన పిడుగును ఆబాలుడు చూడడంతో అక్కడికక్కడే ఫిట్స్ వచ్చి పడిపోయాడు. ఈ ఘటనను గమనించిన కుటుంబీకులు హుటాహుటిన నిజామాబాద్ పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. బాలుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్



టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం మేగ్యాతండా గ్రామ మాజీ.సర్పంచ్ బాదావత్ జ్యోతి రాము కూతురి విహవానికి శనివారం డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట జయ్యరం మాజీ. సర్పంచ్ చెవుల ముత్తయ్య, మేగ్యాతండా గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా చిరంజీవి, మాజీ వార్డ్ మెంబర్ బాదావత్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# 21న సీఎం రేవంత్ రెడ్డి భువనగిరిలో రోడ్ షో ఆర్నర్ మీటింగ్

- సీఎంకు చారిత్రాత్మక స్వాగతం పలకనున్న భువనగిరి కాంగ్రెస్ పార్టీ
- అట్టహాసంగా భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్
- సీఎం రోడ్ షోలో భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్ నుండి భారీగా పాల్గొననున్న నాయకులు, కార్యకర్తలు
- భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి



భువనగిరి పార్లమెంట్ కు జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి తన నామినేషన్ దాఖలు చేయనున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చారిత్రాత్మక స్వాగతం పలకనుందామని భువనగిరి ఎమ్మెల్యే గుమ్మం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఆయన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ఏర్పడ్డ అనంతరం జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా 14 పార్లమెంట్ స్థానాలలో విజయం సాధించి తీరుతామని అనిల్ కుమార్ రెడ్డి భీమా వ్యక్తపరిచారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలు మన్ననలు పొందే విధంగా పరిపాలన కొనసాగిఒచడమే గాక స్వేచ్ఛాయుత వాతావరణంలో రేవంత్ రెడ్డి పరిపాలన కొనసాగుతున్నదని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్యామల కిరణ్ కుమార్ నామినేషన్ సందర్భంగా భువనగిరి పురవీధుల్లో చరిత్రలో కని విని ఎరుగని రీతిలో జన సమీకరణ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వివరించారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలో కలిగి ఉన్న7 అసెంబ్లీ నియోజకవర్గాల నుండి మా పార్టీ ఎమ్మెల్యేలు స్వచ్ఛందంగా జనాన్ని తరలించనున్నారని తెలిపారు. భువనగిరి నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో జన సమీకరణ చేయడం జరుగుతుందని, సీఎం రోడ్ షోకు, కార్నర్ మీటింగ్ లకు పార్టీ క్యాడర్ వేళలో స్వచ్ఛందంగా తల్లి వస్తుందని ఆయన తెలిపారు. గతంలో రెండు పర్యాయాలు కోమటిరెడ్డి బ్రదర్స్ ను గెలిపించిన తరహాలోనే మరో సామల కిరణ్ కుమార్ రెడ్డిని చారిత్రాత్మక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే హూమం అనిల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్ షో కార్నర్ మీటింగుల అనంతరం అభ్యర్థి విజయం ముందుగానే ఖాయమైపోతుందని ఎమ్మెల్యే తెలిపారు. సీఎం రోడ్ షో హైదరాబాద్ చౌరస్తా వద్ద భారీ సంఖ్యలో ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు, వేలాదిగా తరలివచ్చే పార్టీ శ్రేణులు సీఎంకు ఘనంగా స్వాగతం పలికే భారీ రోడ్ షో ద్వారా ప్రిన్స్ కార్నర్, వినాయక చౌరస్తా, సాయిబాబా గుడి నుండి యూటర్న్ తీసుకొని బాబా అంబేద్కర్ సాహెబ్ వినాయక చౌరస్తా వద్ద కార్నర్ మీటింగ్ నిర్వహించబడుతుందని భువనగిరి ఎమ్మెల్యే హూమం అనిల్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ సమావేశంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతశెట్టి వెంకటేశ్వర్లు, టి పి సి సి ప్రధాన కార్యదర్శి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోతన ప్రమోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జంగీర్, ఉపేందర్ రెడ్డి,మహిళా పార్టీ నాయకురాలు దొనకొండ వనిత, భువనగిరి మున్సిపల్ కౌన్సిలర్లు, సలావుద్దీన్, ఇరుపాక నరసింహ, పడిగల ప్రదీప్, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీ యుద్దీన్, నజీర్ ,రాష్ట్ర పార్టీ నాయకులు, నియోజకవర్గంలోని వలిగొండ, బీబీనగర్ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ పార్టీ అధ్యక్షుడు కూర వెంకటేష్, పట్టణంలోని వివిధ వార్డుల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేలను టచ్ చేసి చూడు

(మొదటి పేజీ తరువాయి)..



మల్కాజిగిరి, భువనగిరి, జహీరాబాద్ సీట్లను వదిలేశారు. ఎవరెన్ని ఒప్పందాలు చేసుకున్నా.. అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్‌ను ఓడించిన తెలంగాణ ప్రజలు.. ఈ ఎన్నికల్లో మోదీకి కూడా బుద్ధి చెప్పడం ఖాయం.

### కమ్యూనిస్టులు, టీజేఎస్ మద్దతు తీసుకుంటాం

పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో సీపీఐ, సీపీఎం, టీజేఎస్ పార్టీల మద్దతు తీసుకుంటాం. వారితో చర్చించే బాధ్యతను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చూసుకుంటారు. ప్రజాస్వామ్య పరిరక్షణకోసం కలిసొచ్చే ఇతర పార్టీల మద్దతును కూడా కూడగడతాం. మరో పదేళ్లు తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉంటుంది. ప్రజలకు ఇచ్చి న ప్రతీ హామీని నెరవేస్తుంది. తెలంగాణ బిడ్డల చావులను చూసిన సోనియా గాంధీ మనసు తల్లడిల్లి తెలంగాణ ఇచ్చారు. ఇప్పుడు ఆమె కుటుంబానికి అండగా ఉండేందుకు తెలంగాణ సమాజం సిద్ధంగా ఉంది. ఢిల్లీలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే. 14 మంది ఎంపీలతో ఢిల్లీ వెళ్తాం..” అని రేవంత్ పేర్కొన్నారు.

## కరువు సృష్టి కర్త కేసీఆరే

(మొదటి పేజీ తరువాయి)..



ఎన్నికల కమిషన్ అనుమతి ఇస్తే రైతుల ఖాతాల్లో వేస్తామని మాజీ సీఎం కేసీఆర్ చెప్పారని గుర్తు చేశారు. ఆ నిధులు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు.

### కరువు సృష్టి కర్త కేసీఆరే

ఎన్నికల సమయంలో ఓట్లు పొందేందుకు ప్రాజెక్టుల్లో ఉన్న నీళ్లను తోడేసి కృత్రిమ కరువును సృష్టించిన సృష్టి కర్త కేసీఆరేనని భట్టి విక్రమార్క ఈ సందర్భంగా విమర్శించారు. శ్రీశైలం, నాగర్జునసాగర్ ప్రాజెక్టుల్లో ఉన్న నీటిని జాగ్రత్తగా భద్రపరుచుకుని వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చూసుకోవాల్సిన బాధ్యతను బీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. కాల్వల వెంట నీళ్లు పారించి వృథాగా సముద్రంలోకి వదిలారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడిగడ్డ కుంగిపోవడం వల్ల గత పాలనలోనే నీళ్లను దిగువకు వదిలారన్నారు. గత పాలకుల తప్పిదాల వల్లనే ఇప్పుడు నీటి కొరత ఎదురైందని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి ఎద్దడిని అధిగమించేందుకు అధికార యంత్రాంగంతో సమీక్షలు నిర్వహిస్తూ%ో%రూ.100 కోట్లను అందుబాటులో ఉంచామని గుర్తు చేశారు. గ్రేటర్ హైదరాబాద్‌లో మంచి నీటి కొరతను రానివ్వబోమన్నారు. అందుకు ఎన్ని నిధులైనా వెచ్చిస్తామని చెప్పారు. గత ప్రభుత్వం రూ.43వేల కోట్లతో ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ ప్రయోజనం కనిపించాలి కదా? ఎందుకు కనిపించడం లేదని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేండ్లపాటు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే విధంగా పాలన అందిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రజలపై పన్నుల భారం మోపకుండానే ఆదాయం పెంచుతామన్నారు.

### త్వరలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్

ప్రభుత్వం త్వరలోనే ‘తెలంగాణ పబ్లిక్ స్కూల్స్’ను తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తోందని భట్టి చెప్పారు. విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. అధికారంలోకి రాగానే మొదటి బడ్జెట్‌లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ భవనాల నిర్మాణాలకు రూ.4వేల కోట్లు కేటాయించామని చెప్పారు. విద్యను వ్యాపారంగా మార్చడాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. పదేండ్లుగా అమలు కాని విద్యా హక్కు చట్టాన్ని కచ్చితంగా అమలు చేస్తామన్నారు. ప్రయివేటు, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణపై దృష్టి సారించాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్టు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో తాను పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తానన్నారు. రైతుల ఆత్మహత్యలపై రాష్ట్రంలో ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని కొట్టిపారేశారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను జోడెద్దుల్లా పరుగులు పెట్టిస్తామన్నారు. ప్రాధాన్యతా క్రమంలోనే ఆర్థిక శాఖ నుంచి పెండింగ్ బిల్లులను విడుదల చేస్తున్నట్టు చెప్పారు.

### పీక్ అవర్స్‌లో విద్యుత్ కొనుగోలు

తమ ప్రభుత్వ హయాంలో విద్యుత్ కోతలు లేవనీ, నాణ్యమైన కరెంట్ అందిస్తున్నట్టు భట్టి ఈ సందర్భంగా చెప్పారు. కరెంట్ కోతలపై బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోందన్నారు. యూనిట్ కరెంట్‌ను రూ.20 చొప్పున కొని రాష్ట్ర ప్రజలపై భారం మోపిందని విమర్శించారు. తమ ప్రభుత్వం పవర్ ఎక్స్ఛేంజ్‌లో పీక్ అవర్స్‌లో కూడా యూనిట్‌కు రూ.10 చొప్పున మాత్రమే పారదర్శకంగా కొనుగోలు చేస్తున్నదని వివరించారు. తక్కువ ధరకు వచ్చే గ్రీన్ పవర్ కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు. విభజన చట్టంలో 4వేల మెగావాట్ల ఎన్టీపీసీ థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని కేటాయించినప్పటికీ, పదేండ్లలో దాన్ని బీఆర్ఎస్ సర్కారు విస్మరించిందన్నారు. రాష్ట్రానికి గుదిబండగా మారిన యాదాద్రి, భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్లను ఆ ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ఇప్పుడు రాజకీయ లబ్ది కోసం ఎన్టీపీసీ విద్యుత్తు గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. రాబోయే 25 సంవత్సరాలకు సోలార్ విద్యుత్తును యూనిట్‌కు రూ.5.59 చొప్పున అందించడానికి టెండర్లు వస్తున్న నేపథ్యంలో యూనిట్‌కు రూ.8 నుంచి 9 చొప్పున ఖర్చయ్యే ఎన్టీపీసీతో పీపీఏలు చేసుకోవడం లేదంటూ విమర్శించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలపై భారం మోపకుండా తక్కువ ధరకు గ్రీన్ ఎనర్జీని అందించే సోలార్, పంప్డ్ స్టోరేజీ, సాలిడ్ వేస్ట్, విండ్ పవర్ ఇచ్చే విధంగా కొత్త పవర్ పాలసీని తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు.

# వరంగల్ పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి గెలుపు ఖాయం

టైమ్స్‌ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద, కడారిగూడెం, కట్రియాల గ్రామాలలో వర్ధన్నపేట మండల బీజేపీ అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపు కోసం బూత్ స్థాయిలో కార్యకర్తలు ఏ విధంగా పనిచేయాలన్న కార్యాచరణపై సమ్మేళం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానికులు, ఇతర పార్టీల నుంచి నాయకులు ఏం.డి యాకూబ్ భాషా, ఎం.డి.సఫియా, బాబు, తాటికాయల కృష్ణ తదితరులు బీజేపీలో చేరడంతో వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వరంగల్ పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి గెలుపు ఖాయమని నరేంద్ర మోడీకి దేశవ్యాప్తంగా ఉన్న పేరు ప్రఖ్యాతలు, ఆరూరి రమేష్ గెలుపుకు ఉపయోగపడతాయని మోడీకి కానుకగా ఆరూరు రమేష్ ను పార్లమెంటుకు పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపల్లి రాజేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు నాంపల్లి యాకయ్య, బీజెపి నాయకులు ఇల్లందుల సుదర్శన్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జడ సతీష్, సోషల్ మీడియా జిల్లా కో-కన్వీనర్ కుందూరు మహేందర్ రెడ్డి, గుడ్ల సుభాష్, మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



### బీజేపీ కార్యకర్తలు, శ్రేణులు...

### ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న

వర్ధన్నపేట పట్టణ కేంద్రం లోని 203 బూత్ (3వ వార్డు)లో వరంగల్ ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపు కోసం బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రచారం నిర్వహించారు. ఎంపీ ఎన్నికల్లో గెలుపేలక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చెయ్యాలని వర్ధన్నపేట పట్టణ 3వ వార్డు బీజేపీ కౌన్సిలర్ కొండేటి అనిత సత్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండేటి సత్యం, 203 బూత్ అధ్యక్షులు గిరిప్రసాద్, సోషల్ మీడియా ఇన్చార్జి విక్కీ, దినేష్, వేణు, గణేష్, అశోక్, శ్రీనివాస్, నజీర్, అఖిల్, బాబు



తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా గొంతుక జహంగీర్‌ను ఎంపీగా గెలిపించండి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్న ప్రజల మధ్య ఉంటూ ప్రశ్నించే ప్రజాగొంతుక భువనగిరి పార్లమెంటు సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని అర్వపల్లి నుండి సిపిఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ నామినేషన్ కార్యక్రమానికి భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ జెండా ఊపి వాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండి జహంగీర్ గత 35 సంవత్సరాలుగా కమ్యూనిస్టు పార్టీలో పని చేస్తూ ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ త్రాగునీరు సాగునీరు మూసి నదిని ప్రక్షాళన చేయాలని అనేక ఉద్యమాలు పాదయాత్రలు నిర్వహించిన ప్రజానాయకుడు జహంగీర్ అన్నారు. నీతి నిజాయితీతో కూడిన రాజకీయాలు చేస్తూ ప్రజా పోరాటాలే తన దినచర్యగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్న వ్యక్తి జహంగీర్ అన్నారు. భువనగిరి గడ్డ కమ్యూనిస్టుల అడ్డా అని కమ్యూనిస్టులు నడయాడిన ఈ గడ్డలో వారి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ప్రజా నాయకునిగా ప్రజల మన్ననలు పొందిన గొప్ప వ్యక్తి జహంగీర్ అన్నారు. సిపిఎం పార్టీ పోరాటాల ఫలితంగా పేదలకు భూములు ఇండ్ల స్థలాలు సాధించి పెట్టారన్నారు. మోడీ ప్రభుత్వం దేశంలో దేశ



సంపదని ఉన్నతవరకాలకు దోశ పెడుతూ అంబానీ ఆదానిలకు ప్రభుత్వ రంగ సంస్థల్ని అమ్ముతున్నారని ఆయన అన్నారు మతం పేరా దేవుళ్ళ పేరా విభజిస్తూ పరిపాలన కొనసాగిస్తున్నాడని దుర్మార్గమైన పాలనకు గోరి కట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ప్రజలు మేల్కొలుపు మేలుకోకపోతే భారత రాజ్యాంగాన్ని మార్చి ఆ ప్లేస్లో మనువాదాన్ని తీసుకొచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు రైతాంగం గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడతా ఉంటే నల్ల చట్టాలు తేవాలని చాలా ప్రయత్నాలు చేశాడని దానికి రైతాంగం వేలాదిమంది దేశ నడిబొడ్డులో 13 నెలల పాటు సుదీర్ఘ పోరాటం తర్వాత దిగివచ్చి ముక్కు చెంపలు వేసుకుని మోడీ దిగివచ్చి నల్ల చట్టాల్ని పోరాట ఫలితంగా వెనక్కి తీసుకున్నాడని ఆయన గుర్తు చేశారు నేడు ప్రజలు వాటిని అనుభవిస్తున్నారన్నారు. ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అహర్నిశలు పని చేస్తున్న జహంగీర్ సుత్తి కోడల నక్షత్రం గుర్తుపైన రాజకీయాల కతీతంగా ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు, కో లిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లిసైదులు, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్, సిపిఎం మండల కార్యదర్శివజ్జా శ్రీనివాస్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండ వెంకటరెడ్డి, ఎల్గూరి గోవింద్, ధనియాకుల శ్రీకాంత్, వీరబోయిన రవి, నాయకులు మడ్డి అంజిబాబు, వల్లపు దాసు సాయికుమార్, ఎల్లంల ఆవిలయ్య, శిగా వెంకన్న, నిమ్మన గూటి అబ్బులు, సిగ రవికుమార్, వీరస్వామి, కొప్పోజు సరోజ, అంజయ్యతదితరులు పాల్గొన్నారు.

# ఆరూరి వెంటే మేమంతా..

### బీజేపీలోకి వందలమంది చేరిక

### కలహాలు లేని అభివృద్ధి పాలన మోడీదన్న ఆరూరి



టైమ్స్‌ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:

పార్లమెంట్ ఎన్నికల వేళ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో బీజేపీలోకి చేరికలు జోరుగా సాగుతున్నాయి. ఇప్పటికే కార్పొరేటర్లు, కౌన్సిలర్లు చేరగా తాజాగా శుక్రవారం ఐనవోలు మండలంలోని నర్సింహులగూడెం, పెరుమాండ్లగూడెంలకు చెందిన మాజీ సర్పంచులు కట్కూరి సునీత కుమార్, పిడుగు రజితతో పాటు నందనం, ఒంటిమామిడిపల్లి, ఐనవోలు, కక్కిరాలపల్లి గ్రామాల నుంచి 400 మందికి పైగా బీఆర్ఎస్ కార్యకర్తలు కారు పార్టీకి గుడ్ బై చెప్పి బీజేపీలో



చేరారు. అలాగే, వర్ధన్నపేట మున్సిపాలిటీ, గ్రామీణ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, మున్నూరు కాపు సంఘం నాయకులు కమలదళంతో జత కలిశారు. వారందరికీ వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆరూరి మాట్లాడుతూ, మోదీ పాలనలో పదేళ్లుగా దేశంలో మత కలహాలు, బాంబు పేలుళ్లు, కర్ఫ్యూలు లేనే లేవన్నారు. అన్ని రంగాల్లో దేశం అభివృద్ధి చెందుతోందన్నారు. తెలంగాణాలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైంద న్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, ఎస్సీ మోర్చ రాష్ట్రాధ్యక్షుడు కొండేటి శ్రీధర్, వరంగల్ తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి ఎర్రబెల్లి ప్రదీప్ రావు, బీజేపీ నాయకులు గజ్జెల శ్రీరాములు, కేశవ రెడ్డి, గాడిపల్లి రాజు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధాలలో పోటీ పడుతున్న కాంగ్రెస్ నాయకులు : హరీశ్‌రావు

కాంగ్రెస్ పాలనలో అబద్ధాల పోటీ కొనసాగుతోందని బిఆర్ఎస్ అగ్రనేత, సిద్దిపేట ఎంఎల్ఎ టి.హరీశ్‌రావు పేర్కొన్నారు. రైతుల రుణమాఫీపై సిఎం, డిప్యూటీ సిఎం పోటీపడి అబద్ధాలు మాట్లాడుతున్నారని ఎక్స్ వేదికగా విమర్శించారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు, నూరు అబద్ధాలతో సమానమని మరోసారి నిరూపితమైందని వ్యాఖ్యానించారు. అబద్ధాల్లో సిఎం రేవంత్ రెడ్డితో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క పోటీ పడుతున్నారన్నారు. నిరుద్యోగ భృతిపై కాంగ్రెస్ పార్టీ ఎలాంటి హామీ ఇవ్వలేదని నిండు అసెంబ్లీలో ప్రకటించి అభాసుపాలైన భట్టి.. తాజాగా రుణమాఫీపై కూడా నాలుక మడత పెట్టారని పేర్కొన్నారు. వంద రోజుల్లో రుణమాఫీ చేస్తామని హామీ ఇవ్వలేదని భట్టి విక్రమార్క చెప్పడం 70 లక్షల మంది రైతులను ఘోరంగా వంచించడమే అని మండిపడ్డారు. డిసెంబర్ 9నే 2 లక్షల రుణమాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడి హోదాలో చెప్పడమే గాక, ముఖ్యమంత్రిగా మొదటి సంతకం రుణమాఫీపైనే అని చెప్పిన విషయం భట్టికి తెలియనట్టు నటించడం హాస్యాస్పదం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఏరు దాటే దాకా ఓడ మల్లన్న, ఏరు దాటాక బోడి మల్లన్న అన్నట్లు ఉంది కాంగ్రెస్ నాయకుల పరిస్థితి అని విమర్శించారు. ఎన్నికల ముందు హామీల వర్షం గుప్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ, అయిపోయాక



మొండి చేయి చూపిస్తున్నదని పేర్కొన్నారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో తప్పక బుద్ధి చెబుతారని అన్నారు. నిన్న నిరుద్యోగ భృతిపై ఎగవేత నేడు రైతు రుణ మాఫీపై దాట వేత ధోరణి ప్రదర్శిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ నేతల మోసాలకు ఇవిగో సాక్ష్యాలు అంటూ హరీశ్‌రావు ఎక్స్‌లో వీడియోను పోస్టు చేశారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
20-04-2024


# ప్రచారమా...? దూషణల పర్వమా...?

- భానుడి భగభగ.... నిప్పుల కొలిమిగా మారుతున్న అభ్యర్థుల ప్రచారం
- 21న కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్.. పాల్గొనున్న సీఎం రేవంత్
- భువనగిరిలో సీఎం రేవంత్ రెడ్డి రోడ్ షో..
- ప్లాట్ ఆక్రమించాడని భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిపై కంచర్ల రాధిక అనే మహిళ ఫిర్యాదు
- చామల కిరణ్ కుమార్ రెడ్డిపై ఆదిభట్ల పోలీస్ స్టేషన్‌లో భూకబ్జా కేసు నమోదు
- గతంలో రాహుల్ గాంధీ సంతకాన్ని ఫోర్జరీ చేశాడని భువనగిరి టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ ఆరోపణ

## చామలపై కేసు నమోదు!





టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ను ప్రకటించిన అనంతరం అభ్యర్థుల ఎంపిక ఆయా రాజకీయ పార్టీల అధిష్టానం అభ్యర్థులను ఎంపిక చేసింది. గత వారం రోజులుగా భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. మరోవైపు వడగాలులు వీస్తుండటంతో ఆయా రాజకీయ పార్టీల అభ్యర్థులు మండల కేంద్రాల్లో ఎన్నికల సన్నాహక సమావేశాలు, నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశాలు నిర్వహించుకుంటు మెల్ల మెల్లగా ఎన్నికల వేడిని రాజేస్తున్నాయి. ఈ సమయాలలో ఆయా రాజకీయ పార్టీల సీనియర్ ముఖ్యనేతలు, పరుష పదజాలాలతో ఒకరిపై మరొకరు దొమ్మెత్తి పోసుకుంటున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ వ్యతిరేకతతో కెసిఆర్ పాలనలో మార్పు కోరుకుంటూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రజలు గెలిపించుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ పట్ల చూపిన ఊపు పార్లమెంట్ ఎన్నికలలో కూడా రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులను గెలిపించుకుంటారన్న దీమాలో గత నెల రోజులుగా గ్రామ గ్రామాన ఎటువంటి ప్రచార అస్త్రాలు సందించకుండా స్వచ్ఛందంగా ప్రజలే తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటారని ధీమాతో కొట్టుమిట్టాడుతున్నారే తప్ప తమ 125 రోజుల కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు, అన్నదాతలు, మైనార్టీలు. ఇతర బలహీన వర్గాల ప్రజలు ఏమనుకుంటున్నారో అన్న విషయంపై లోతుగా చర్చించిన దాఖలాలు కనిపించడం లేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గులాబీ బాస్ తమ ఎంపీ అభ్యర్థుల విజయం కోసం నియోజకవర్గాల వారీగా ముఖ్య కార్యకర్తలు, సమన్వయకర్తల సమావేశాలను నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం, బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులపై విమర్శనాస్త్రాలు సందించ లేకపోయారని కాంగ్రెస్ అభిమానులు అభిప్రాయపడుతున్నారు. కుల సంఘాల వారీగా అంతర్గత సమావేశాలు ఏర్పాటు చేసుకుంటూ, డబ్బులు మాట్లాడుకుంటూ ప్రయాణాలను, ప్రచార సమరాన్ని ముందుకు కొనసాగిస్తూ పోతున్నారు. హైదరాబాద్‌కు కూతవేటు దూరంలో ఉన్న భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గానికి తమ తమ పార్టీ అభ్యర్థులను ప్రకటించేందుకు కాలయాపన చేసిన విషయం తెలిసిందే. ముందస్తుగా భారతీయ జనతా పార్టీ తన అభ్యర్థి బీసీ కార్డును విసిరింది. అసెంబ్లీ ఎన్నికల్లో చితికిలపడ్డ బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వానికి 100 రోజుల సమయం ఇవ్వాలని ముందుగానే నిర్ణయించుకున్న సంగతి తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ క్యాబినెట్ ర్యాంక్ మంత్రులు, ఆ పార్టీ ముఖ్య నాయకులందరూ జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో రాజకీయంగా బలహీనపరిచేందుకు వ్యక్తిగత దూషణలకు దిగిన విషయం పాఠకులకు విధితమే. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన శిష్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి ని భువనగిరి అభ్యర్థిగా ప్రకటింప చేసుకోవడంలో విజయం సాధించాడు. రిస్క్ సెగ్మెంట్ లోని ఏడు నియోజకవర్గాలలో, 6 నియోజకవర్గాలను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించే విషయం తెలిసిందే. నియోజకవర్గాల వారీగా నిర్వహిస్తున్న సభలు సమావేశాలలో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి గుణగణాలు, కార్యదీక్ష, విజయం సాధించి పెడితే భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గాలలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులు అన్నిటిని పూర్తి చేయడమే గాక ప్రజలకు అందుబాటులో ఉంటాడని ఏ ఒక్క నాయకుడు మనస్ఫూర్తిగా ప్రకటించకపోవడం, ఎవరి డబ్బా వారు కొట్టుకోవడం, సమావేశాల అనంతరం నాయకులు కార్యకర్తలతో ఎవరికి వారే యమునా తీరే అన్న చందాన ఫోటోలు దిగుతూ గందరగోళ పరిస్థితులు సృష్టించిన విషయం తెలిసిందేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కి అడ్డగా ఉన్న భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం లో ఏలాగైన విజయం సాధించాలన్న పట్టుదలతో కాంగ్రెస్ పార్టీ ఉన్న నేపథ్యంలో ఈనెల 21న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత అభ్యర్థన చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ భారీ జనసందోహం మధ్య రోడ్ షో, కార్నర్ మీటింగుల ను నిర్వహించబోనున్నారు. పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాల కేంద్రాలలో డోర్ టు డోర్ ప్రచార వేదికలను ఏర్పాటు చేసుకోవడంతో పాటు భారీ ప్రదర్శన ద్వారా కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటాలని చూస్తుంది.

### ● చామల కిరణ్ కుమార్ రెడ్డిపై ఆదిభట్ల పోలీస్ స్టేషన్‌లో భూకబ్జా కేసు నమోదు

ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి చుట్టూ వివాదాలు కమ్ముకుంటున్నాయి. రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రాగన్నగూడ లోని సర్వే నెంబర్ 500, 501 లో ప్రైవేట్ వ్యక్తులు వెంచర్స్ చేసి ఉండిరి. అందులో కలిగి ఉన్న 200 చదరపు గజాల ప్లాట్ ను చామల కిరణ్ కుమార్ రెడ్డి అనే వ్యక్తి కబ్జా చేశాడంటూ కంచెర్ల రాధిక అనే మహిళ ఇటీవల సంబంధిత కోర్టులో ఫిర్యాదు నమోదు చేయడం జరిగింది. న్యాయస్థానం రాధిక ఫిర్యాదును ఆదిభట్ల పోలీస్ స్టేషన్ సదరు వ్యక్తిపై క్రిమినల్ కేసు నమోదు చేసి విచారణ జరపమని ఆదేశించింది. ఈ మేరకు ఆదిభట్ల స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్.రాఘువేందర్ రెడ్డి సీఆర్ పీసీ సెక్షన్ 427, 447, 506 కింద కేసు నమోదు చేసి సమగ్ర విచారణ చేపట్టినట్లు శుక్రవారం సిఐ మీడియాతో తెలిపారు. ఫిర్యాదు దారులు కంచర్ల రాధిక కొనుగోలు చేసిన ప్లాట్లు, చామల కిరణ్ కుమార్ రెడ్డి కొనుగోలు చేసిన ప్లాట్ల ల వివరాలను సంబంధిత కార్యాలయాల నుండి సేకరించి పూర్తిస్థాయిలో విచారిస్తామని, అట్టి డాక్యుమెంట్స్ ల ఆధారంగా చేపట్టిన సమగ్ర విచారణ నివేదికను కోర్టుకు సమర్పిస్తామని ఆదిబట్ల స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్. రాఘువేందర్ రెడ్డి తెలిపారు. నేరం రుజువు అయ్యేంత వరకు ఒకరిపై ఆరోపణలు చేయడం సమంజసం కాదని సిఐ అభిప్రాయపడ్డారు. ఇదిలా ఉండగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి సిహెచ్ సుధీర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ చామల కిరణ్ కుమార్ రెడ్డి సదరు సర్వేనెంబర్లలో ప్లాట్స్ నంబర్, 14, 15, 16, 37, 38, 39 ప్లాట్లను చామల కిరణ్ కుమార్ రెడ్డి కొనుగోలు చేశాడని, ఫిర్యాదుదారులు కంచర్ల రాధిక ప్లాటు 65గా ఆమె కోర్టులో సమర్పించిన ఫిర్యాదులో పేర్కొనడం జరిగిందని సిఐ రాఘువేందర్ రెడ్డి మీడియాతో తెలిపారు. కంప్లేనెంట్ రాధిక గతంలో ఇదే ప్లాటుపై ఫిర్యాదు చేయగా అప్పట్లో ఆదిభట్ల సీఐ, దరఖాస్తు సివిల్ నేచర్ దరఖాస్తు అని పిఎస్‌లో కేసు నమోదు చేయకుండా సమగ్ర విచారణ చేయకుండా తిప్పికొట్టారని తెలిపారు. ఈ వెంచర్ యొక్క గొప్పతనం ఏదంటే ఈ సర్వే నెంబర్లలో వెంచర్ చేసిన గతంలో అప్పట్లో ప్లాట్లు చేసిన వ్యక్తి మూడుసార్లు రిజిస్ట్రేషన్ చేసి విక్రయించినట్లు, ఫిర్యాదు ఉన్నాయని తెలిసింది. అప్పట్లో ఈ భూమిపై పేపర్ లేఔట్ చేసి మూడేసి సార్లు విక్రయించడం సూచనియమని గ్రామస్తులు తెలపడం విశేషం.. గత పక్షం రోజుల క్రితం భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశం యాదవ్ చామల కిరణ్ కుమార్ రెడ్డి గతంలో సాక్షాత్తు రాహుల్ గాంధీ శతకాన్ని ఫోర్జరీ చేయడంతో ఇతని పార్టీ నుండి డిస్మిస్ చేయడం జరిగిందని అటువంటి వ్యక్తిని అధిష్టానం ఎప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుందో అంటూ బాహాటంగా విమర్శలు చేసిన విషయం పాఠకులకు విధితమే.

# రష్యన్ బాంబర్‌ను క్షిపణులతో కూల్చేశాం..



### ఉక్రెయిన్ ప్రకటన
### లోపం వల్ల విమానం కూలిందన్న రష్యా

కీవ్ (ఉక్రెయిన్) : ఒక రష్యన్ వ్యూహాత్మక బాంబర్‌ను తాము కూల్చివేసినట్లు ఉక్రెయిన్ శుక్రవారం వెల్లడించింది. అయితే, రష్యన్ అధికారులు ఆ వాదనను తోసిపుచ్చారు. ఒక యుద్ధ ప్రక్రియ తరువాత ఒక లోపం వల్ల విమానం అంతగా జనం లేని ప్రాంతంలో కూలిపోయిందని మాస్కో అధికారులు తెలిపారు. అయితే, ఏ ప్రకటననూ స్వతంత్రంగా నిర్ధారించలేకపోయారు. రెండు సంవత్సరాలకు పైనుంచి సాగుతున్న యుద్ధంలో రష్యన్ యుద్ధ విమానాలను కూల్చివేశామన్న ఉక్రెయిన్ గత ప్రకటనలపై మాస్కో మౌనం వహించడమో లేక వాటిని ఖండించడమో జరిగింది. ఇది ఇలా ఉండగా, ఉక్రెయిన్ మధ్య డినిప్రో ప్రాంతంలోని నగరాలపై రష్యన్ క్షిపణుల దాడి జరిగిందని, 8 సంవత్సరాల బాలికతో సహా ఎనిమిది మంది మృతి చెందారని, మరి 25 మంది గాయపడ్డారని స్థానిక అధికారులు తెలియజేశారు. మరిన్ని పాశ్చాత్య గగనతల రక్షణ వ్యవస్థలను సమకూర్చాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ మళ్లీ విజ్ఞప్తి చేశారు. ఇటీవలి ఇరానియన్ దాడిని ఇజ్రాయెల్ తిప్పికొట్టిన తీరుతో ఆయన పోలిక తెస్తూ యుఎస్‌కు ఆ విజ్ఞప్తి చేశారు. కాగా, టియు 22ఎం3 బాంబర్‌ను విమాన విధ్వంసక క్షిపణులతో కూల్చివేయడానికి వైమానిక, మిలిటరీ వేగు సంస్థలు సహకరించుకున్నాయని ఉక్రెయిన్ తెలియజేసింది. తమ భూభాగంలో నుంచి ఉక్రెయిన్ లక్ష్యాలపై కెహెచ్22 క్రూజ్ క్షిపణుల ప్రయోగానికి రష్యా సాధారణంగా ఆ బాంబర్‌ను ఉపయోగిస్తుంటుంది. ఆ విమానం అణ్వస్త్రాలను కూడా తీసుకువెళ్లగలదు. ఉక్రెయిన్ సరిహద్దుదకు వందలాది కిలో మీటర్ల దూరంలో స్టావ్రోపోల్ ప్రాంతంలో 'ఒక నిర్జన ప్రదేశం'లో యుద్ధ విమానం కూలిందని రష్యన్ రక్షణ మంత్రిత్వశాఖ తెలిపింది. విమానంలో నుంచి దూకిన తరువాత ముగ్గురు సిబ్బందిని రక్షించినట్లు, నాలుగవ ఉద్యోగి కోసం అన్వేషణ సాగుతున్నట్లు మంత్రిత్వశాఖ వివరించింది.

# చెన్నైకి లక్నో చెక్..



### సూపర్‌కింగ్స్‌పై సూపర్‌జెయింట్స్ గెలుపు
### చెన్నై 176/6, లక్నో 180/2

**లక్నో**

చెన్నై సూపర్‌కింగ్స్ జోరుకు లక్నో సూపర్‌జెయింట్స్ బ్రేక్ వేసింది. 177 పరుగుల లక్ష్యాన్ని లక్నో సూపర్‌జెయింట్స్ మరో ఆరు బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. 8 వికెట్ల తేడాతో సూపర్‌కింగ్స్‌పై ఘన విజయం సాధించింది. ఛేదనలో ఓపెనర్లు కెఎల్ రాహుల్ (82, 53 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్స్‌లు), క్వింటన్ డికాక్ (54, 43 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) అర్థ సెంచరీలతో కదం తొక్కగా.. నికోలస్ పూరన్ (23 నాటౌట్, 12 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), మార్కస్ స్టోయినిస్ (8 నాటౌట్) రాణించారు. 19 ఓవర్లలో 2 వికెట్లకు 180 పరుగులు చేసిన లక్నో సూపర్‌జెయింట్స్ సీజన్లో నాల్గో విజయం నమోదు చేసింది. అంతకుముందు, రవీంద్ర జడేజా (57 నాటౌట్, 40 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) అజేయ అర్థ సెంచ, ఎం.ఎస్ ధోని (28 నాటౌట్, 9 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) ధనాధన్ ఇన్నింగ్స్‌తో తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై సూపర్‌కింగ్స్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 176 పరుగులు చేసింది.సొంతగడ్డపై టాస్ నెగ్గిన లక్నో సూపర్‌జెయింట్స్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. సూపర్‌కింగ్స్ స్టార్ ఓపెనర్ రచిన్ రవీంద్ర (0)ను సున్నా పరుగులకే అవుట్ చేసిన మోషిన్ ఖాన్.. లక్నో సూపర్‌జెయింట్స్‌కు అదిరే ఆరంభం అందించాడు. మరో ఓపెనర్ అజింక్య రహానె (36, 24 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) పవర్‌ప్లేలో రాణించాడు. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (17, 13 బంతుల్లో 1 ఫోర్)తో కలిసి ఇన్నింగ్స్‌కు ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేశాడు. కానీ పవర్‌ప్లే ముగిసేలోపే రుతురాజ్ గైక్వాడ్ నిష్క్రమించగా.. పది ఓవర్ల లోపే రహానె సైతం డగౌట్ బాట పట్టాడు. సూపర్ ఫామ్‌లో ఉన్న శివం దూబె (3), సమీర్ రిజ్వీ (1) అనూహ్యంగా విఫలమయ్యారు. సూపర్‌జెయింట్స్ స్పిన్నర్ కృనాల్ పాండ్య మాయజాలంతో పరుగుల కట్టడి చేశాడు. ఈ దశలో రవీంద్ర జడేజా (57 నాటౌట్) ఇన్నింగ్స్‌ను నిలబెట్టాడు. మోయిన్ అలీ (30, 20 బంతుల్లో 3 సిక్స్‌లు)తో కలిసి మంచి స్కోరు దిశగా నడిపించాడు. సూపర్‌జెయింట్స్ బౌలర్ల మెరుపులతో చెన్నై సూపర్‌కింగ్స్ స్వల్ప స్కోరుకే పరిమితం అయ్యేలా కనిపించింది. కానీ ఆఖర్లో క్రీజులోకి వచ్చిన ఎం.ఎస్ ధోని (28 నాటౌట్) సూపర్‌కింగ్స్‌కు డిఫెండ్ చేసుకోగల స్కోరు అందించాడు. 9 బంతుల్లోనే మూడు ఫోర్లు, రెండు సిక్సర్లు సంధించిన మహేంద్రుడు.. సూపర్‌జెయింట్స్ బౌలర్లను డెత్ ఓవర్లలో దంచికొట్టాడు. ధోని మెరుపులతో చివరి నాలుగు ఓవర్లలో సూపర్‌కింగ్స్ 63 పరుగులు పిండుకుంది.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066